f t i /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | సోమవారం • 20-2-2023 • సంపుటి:7 • సంచిక:46 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

మాఘమాసం, సోమవారం, తిథి: శు.పాడ్యమి, మ.12.35 నుంచి రేపు ఉ.9.05 వరకు, నక్షత్రం: శతభిష, దయం 11.46 నుంచి రేపు ఉ.6.56 వరకు, వర్జ్యం: రా.6.08-7.33 వరకు, దుర్ముహూర్తం: మ.12.06 నుంచి 12.52 వరకు, రాహుకాలం: ఉ.8.10-ఉ.9.37 వరకు


## అరుణాచల్‌ప్రదేశ్‌లో భూకంపం..



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: ప్రపంచంలో ఇటీవల కాలంలో వరసగా భూకంపాలు నమోదు అవుతున్నాయి. టర్కీ భూకంప విషాదం ముగియకముందే పలు ప్రాంతాల్లో భూకంపాలు వస్తున్నాయి. తాజాగా ఈశాన్య రాష్ట్రం అరుణాచల్ ప్రదేశ్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్ పై 3.8 తీవ్రతతో ఆదివారం భూకంపం వచ్చింది. అరుణాచల్ ప్రదేశ్‌తో పాటు అస్సాం, భూటాన్ దేశం తూర్పు ప్రాంతాల ..మిగతా 2లో

## ఇంకోసారి ఇలా చేయొద్దు..

### నిఘా బెలూన్లపై చైనాకు అమెరికా హెచ్చరిక



మ్యూనిచ్: అమెరికా గగనతలంపై చైనా నిఘా బెలూన్లు కలకలం రేపిన సంగతి తెలిసిందే. బెలూన్లను అమెరికా కూల్చేయడం, చైనా తీవ్రంగా స్పందించడంతో రెండు దేశాల మధ్య మాటల యుద్ధం నడిచింది. ఈ నేపథ్యంలో బాధ్యతారాహిత్య చర్యలను పునరావృతం చేయొద్దంటూ చైనాకు అమెరికా వార్నింగ్ ఇచ్చింది. జర్మనీలో ..మిగతా 2లో

## శివరాత్రి పోస్టర్ చిచ్చు..

### బీజేపీ, వైసీపీ మాటల యుద్ధం

హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఉంది

ప్రభుత్వం క్షమాపణలు చెప్పాల్సిందే

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

బీజేపీది అనవసర రాద్ధాంతం

దిగజారుడు వక్రీకరణలకు పాల్పడుతోంది

మంత్రి బొత్స సత్యనారాయణ



అమరావతి, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): శివరాత్రి సందర్భంగా వైఎస్ఆర్సీపీ తన అధికార ట్విటర్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసిన ఓ పోస్టర్ వివాదానికి దారితీసింది. ఈ పోస్టర్ హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఉందంటూ.. బీజేపీ వాళ్లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిని వెంటనే తొలగించాల్సిందిగా వాళ్లు డిమాండ్ చేస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఈ పోస్టర్‌పై సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు. ప్రతిపక్ష పార్టీల మనుగడ పూర్తిగా కనుమరుగు చేయడమే రాష్ట్రంలో రాజ్యాంగబద్ధమైన వ్యవస్థల లక్ష్యంగా కనిపిస్తుందని ఆరోపించారు. ''పేద వాళ్ళు అని పేర్కొంటూనే, చేతిలో ఢమరుకాన్ని చిత్రీకరించిన చర్య హైందవ ధర్మం, హిందువుల మనోభావాల పట్ల వైసీపీ ప్రభుత్వం యొక్క చులకన భావానికి ప్రతీక. ఇలాంటి ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తూ, హైందవ సమాజానికి తక్షణమే క్షమాపణలు చెప్పాలని వైఎస్ఆర్సీపీని డిమాండ్ చేస్తున్నాను'' అంటూ ట్వీట్ చేశారు. అంతేకాదు.. ''రాష్ట్రంలో ఉన్న గిరిజన సంకేమ హాస్టళ్ళు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో ఉండే పిల్లలకు సరిగా తిండిపెట్టలేరు గానీ మన సీఎం వైఎస్ జగన్ శివుడికి పాలుపోసి శివతత్వాన్ని బోధించేస్తారు'' అని పేర్కొన్నారు. ''అధికారమే పరమావధిగా భావిస్తూ.. హిందువులను కేవలం ఓటు బ్యాంకుగానే భావిస్తారు. హైందవ ధర్మ విఘాతానికి పాల్పడే అసాంఘిక శక్తులను నిలువరించకపోగా, నేరుగా పార్టీ అధికారిక ఖాతా నుండే పరమేశ్వరుని కించపరిచే ప్రచారాలు చేయిస్తున్నారు. మీ భావజాలాన్ని ప్రజలు గమనిస్తున్నారు'' అంటూ మరో ట్వీట్‌లో ఫైర్ అయ్యారు. అలాగే మార్కాపురంలో మాట్లాడుతూ.. జగన్ పరిపాలనలో హిందువులకు అనేక రకాల అవమానాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో అంతర్వేదిలో రథం దగ్ధం జరిగితే ఇంతవరకు ద్రోహులను శిక్షించలేదన్నారు. అలాగే, విజయనగరంలో రాముడు విగ్రహానికి శిరచ్ఛేదనం జరిగితే ఇప్పటివరకు ఎవరిని అరెస్ట్ చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలోని హిందూ దేవాలయాలను ఆదాయ వనరులుగా రాష్ట్ర దేవాదాయ శాఖ మార్చుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు సోము వీర్రాజు.

ఇందుకు మంత్రి బొత్స నారాయణ తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. శివరాత్రి పోస్టింగ్ మీద బీజేపీది అనవసర రాద్ధాంతం చేస్తోందని వ్యాఖ్యానించారు. హిందువుల మనోభావాలు ఏ విధంగా దెబ్బతిన్నాయో బీజేపీ ..మిగతా 2లో

## ఆ డీల్ విలువ రూ.2000 కోట్లు



### ఎమ్మెల్యేకు రూ.50 కోట్లు, ఎంపీకి రూ.100 కోట్లు..


### ఎంపీ సంజయ్ రౌత్

ముంబయి, ఫిబ్రవరి 16: శివసేన పార్టీ, ఎన్నికల గుర్తు 'విల్లు-బాణం' ను కోల్పోవడంపై ఉద్ధవ్ ఠాక్రే వర్గం నాయకుడు ఎంపీ సంజయ్ రౌత్ స్పందించారు. ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయం న్యాయం కాదని.. వ్యాపారం ఒప్పందం అని దీని కోసం ఏకంగా 6 నెలల్లో రూ.2000 కోట్ల విలువైన లావాదేవీలు జరిగినట్లు ఆరోపించారు. రూ.2000 కోట్ల కేవలం ప్రాథమిక అంచనా అని.. ఇది వందశాతం నిజమని, అధికార పక్షానికి దగ్గరగా ఉండే ఓ బిల్డర్ ఈ విషయాలను వెల్లడించారని, త్వరలోనే అన్ని నిజాలు బయటకు వస్తాయని రౌత్ అన్నారు. మా పార్టీ, విల్లుబాణం గుర్తును కొనుగోలు చేసేందుకు భారీగా డీల్ చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యేలకు రూ.50 కోట్లు, ఎంపీలకు రూ.100 కోట్లు, మా కౌన్సిలర్లను కొనుగోలు చేసేందుకు రూ.50 లక్షల నుంచి 1 కోట్ల వరకు చెల్లించి పార్టీ మారేలా ..మిగతా 2లో



## భారత్‌లో ఏడాదికి 15వేల అవయవ మార్పిడిలు..!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: కొన్నేళ్లుగా వైద్యరంగంలో ఆధునిక సాంకేతికత, అవయవ దానంపై ప్రజల్లో పెరుగుతోన్న అవగాహనతో ఎంతో మంది ప్రాణాలు కాపాడగలుగుతున్నామని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు కూడా పెరుగుతున్నాయి. తాజాగా ఈ సంఖ్య ఏడాదికి 15వేలకు చేరుకుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. దేశంలో అవయవ మార్పిడిల సంఖ్య ఈ స్థాయికి చేరుకోవడం ఇదే తొలిసారి అని పేర్కొంది. 'కొవిడ్ తర్వాత అవయవ మార్పిడి కేసుల్లో ఎంతో వేగం పెరిగింది. గతేడాది 15వేల ..మిగతా 2లో



## విచిత్ర ఆకారంలో గ్రహశకలం..

### 2040లో భూమికి అత్యంత సమీపంలోకి

### ఇటీవల గుర్తించిన నాసా

న్యూయార్క్: సౌరకుటుంబంలో అనేక గ్రహశకలాలు సూర్యుడి చుట్టూ పరిభ్రమిస్తుంటాయి. చాలా వరకు గ్రహశకలాలు ఆస్ట్రాయిడ్ బెల్ట్‌లోనే ఉంటాయి. కొన్నిసార్లు మాత్రం వీటి నుంచి బయటపడి సూర్యుడి చుట్టూ తిరుగుతుంటాయి. అయితే అలాంటి ఓ గ్రహ శకలాన్ని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా గుర్తించింది. అయితే తాజాగా కనుగొన్న గ్రహశకలం మాత్రం విచిత్రమైన ఆకారంలో ఉంది. ఓ పెద్ద భవనం ..మిగతా 2లో

## రాష్ట్రంలో కొత్తగా 875 రోడ్ల పునరుద్ధరణ

### జగన్ సారథ్యంలో పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీ

### ఎంపీ విజయసాయిరెడ్డి



విజయవాడ, ఫిబ్రవరి 19, (మనం బ్యూరో): రాష్ట్రంలో కొత్తగా 875 రోడ్లను పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలిపారు. ఒక్కో నియోజక వర్గంలో కీలకమైన ఐదు రోడ్లను ..మిగతా 2లో


## రాజకీయం వేరు.. బంధుత్వం వేరు..!



### చంద్రబాబుతో విజయసాయి రెడ్డి సమావేశం

### ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఉప్పు నిప్పులా ఉండే వారిద్దరూ కలుసుకున్నారు. వారిద్దరూ ఎవరో కాదు ..మిగతా 2లో



## పాకిస్థాన్ ఇప్పటికే దివాలా తీసింది..

### పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 19: ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్.. రేపోమాపో దివాలా తీయనుందనే అంచనాలు బలంగా వినిపిస్తున్నాయి. అయితే, అది ఎప్పుడో జరిగిపోయిందని ఆ దేశ రక్షణశాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్వయంగా చెప్పారు. దీనికి ఆ దేశ వ్యవస్థలు, అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులే కారణమని శనివారం ఓ కార్యక్రమంలో అన్నారు. ''పాకిస్థాన్ సంక్షోభంలోకి కూరుకుపోతోందని.. ..మిగతా 2లో



## చిన్నారి రేవతి మరణం బాధించింది

### జనసేన అధినేత పవన్‌కల్యాణ్

2

## టీడీపీలోకి కన్నా..!

### 23న చంద్రబాబు సమక్షంలో చేరే అవకాశం



అమరావతి, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): ఇటీవల బీజేపీకి గుడ్‌బై చెప్పిన మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ త్వరలోనే టీడీపీలో చేరనున్నట్టు తెలుస్తోంది. ఈ నెల 23న టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో కన్నా పసుపు కండువా కప్పుకోనున్నారు. కన్నాతో పాటు ఆయన ముఖ్య అనుచరులు కూడా టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. పార్టీలో చేరే రోజున ఉదయం తాను సెంటిమెంట్‌గా భావించే అమరావతి దేవాలయంలో కన్నా ప్రత్యేక పూజలు చేయనున్నట్టు సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. కాగా, కన్నా చేరికకు టీడీపీ హైకమాండ్ ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. టీడీపీలో చేరిన తర్వాత కన్నాకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నట్టు భావిస్తున్నారు. అయితే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎప్పటి నుంచో కోవెలమూడి రవీంద్ర ఉన్నందున, కన్నాను సత్తెనపల్లి బరిలో దించే అవకాశాలున్నాయంటూ ప్రచారం జరుగుతోంది. సత్తెనపల్లిలో కాపు ఓటు బ్యాంకు గణనీయంగా ఉన్నందున, కన్నా ప్రభావం అక్కడ పనిచేస్తుందని టీడీపీ భావిస్తున్నట్టు టాక్ వినిపిస్తోంది. కాగా, గత ..మిగతా 2లో

## కోలుకుని తిరిగొస్తారని ఆశించాం



వచ్చే ఎన్నికల్లో తారకరత్న పోటీ చేస్తానన్నారు.. ఇంతలోనే ఇలా

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 2

### మంచిమాట

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దాని వల్ల లభించే ప్రతి ఫలం అంత తీయగా ఉంటుంది.

శుభోదయం

## ఎస్ఆర్ఎంఐఎస్‌టీ వీసీకి అత్యంత ఉత్తమ గౌరవం





గౌరవ కల్నల్ ర్యాంకుతో సత్కారం

క్రమశిక్షణ కూడా జీవితంలో అవసరమైన లక్షణం

వివరాలు 2

## నార్సింగిలో దారుణం..



- వివాహితపై గ్యాంగ్ రేప్
- మద్యం తాగించి కారులో తిప్పుతూ దారుణం

వివరాలు 2




## 27 నుంచి అసెంబ్లీ

తొలి రోజు గవర్నర్ ప్రసంగం

28న సంతాప తీర్మానాలతో పాటుగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం పైన చర్చ

మార్చి 9 లేదా 10న బడ్జెట్? 2

## ఇంకోసారి ఇలా చేయొద్దు..

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతున్న మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో చైనా దౌత్యవేత్త వాంగ్ యీతో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ సమావేశమయ్యారు. తమ సార్వభౌమత్వానికి ముప్పు కలిగించే చర్యలను అమెరికా సహించబోదని స్పష్టం చేశారు. ''అమెరికా గగనతలంలో నిఘా బెలూన్ల ద్వారా దేశ సార్వభౌమాధికారానికి వాటిల్లిన ముప్పుపై, అంతర్జాతీయ చట్టానికి విరుద్ధంగా చైనా వ్యవహరించడంపై వాంగ్ యీతో బ్లింకెన్ మాట్లాడారు. ఆలాంటి బాధ్యతారాహిత్య చర్య మరోసారి జరగకూడదని హెచ్చరించారు'' అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి నెడ్ ప్రైస్ వెల్లడించారు. అమెరికా సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించే ఎలాంటి చర్యలను సహించబోమని బ్లింకెన్ స్పష్టం చేశారని తెలిపారు. ఉక్రెయిన్ పై సైనిక చర్య కొనసాగిస్తున్న రష్యాకు సహకారం అందిస్తే ఎదురయ్యే చిక్కులు, పరిణామాల గురించి వార్నింగ్ ఇచ్చినట్లు చెప్పారు. దాదాపు గంట పాటు చర్చలు జరిగినట్లు వివరించారు.

## అరుణాచల్‌ప్రదేశ్‌లో భూకంపం..

(మొదటిపేజీ తరువాయి)

వరకు ప్రకంపనలు వచ్చాయి. అరుణాచల్ ప్రదేశ్ పశ్చిమ ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం 12.12 గంటలకు 3.8 తీవ్రతతో భూకంపం నమోదు అయినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. భూటాన్ సరిహద్దుల్లోని పశ్చిమ కమెంగ్‌లో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉంది. ఇప్పటి వరకు ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టాలు నమోదు కాలేదు. ఈశాన్య రాష్ట్రాలు, హిమాలయ పర్వతాలు అధికంగా భూకంపాలు సంభవించే జోన్ లో ఉన్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో తరుచుగా భూకంపాలు వస్తుంటాయి. ఇదిలా ఉంటే ఏదో ఓ రోజు హిమాలయ ప్రాంతం, ఈశాన్య రాష్ట్రాల్లో భారీ భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రాంతంలో భూగర్భంలో టెక్టానిక్ ప్లేట్ యాక్టివిటీ పెరుగుతోంది. ఇండియన్ టెక్టానిక్ ప్లేట్ ప్రతీ ఏడాది ఉత్తరం వైపుగా కదులుతూ.. ఆసియా టెక్టానిక్ ప్లేట్ ను నెట్టుతోంది. ఈ పరిణామం ఏదో సందర్భంలో భారీ భూకంపానికి దారి తీసే అవకాశం ఉందని తెలుస్తోంది.

## భారత్‌లో ఏడాదికి 15వేల అవయవ మార్పిడిలు..!

(మొదటిపేజీ తరువాయి)

మార్పిడిలు జరిగాయి. ఈ స్థాయిలో జరగడం ఇదే తొలిసారి. ఇంతకుముందుతో పోలిస్తే అవయవ మార్పిడి కేసుల సంఖ్యలో 27శాతం పెరుగుదల కనిపించింది' అని కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్ పేర్కొన్నారు. కేంద్ర ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన నోటో సైంటిఫిక్ డైలాగ్-2023 కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. వీటికోసం కేంద్ర, రాష్ట్ర, ప్రాంతీయ స్థాయిలోనూ ప్రత్యేక విభాగాలు ఉన్నాయని చెప్పారు. భారత్‌లో వృద్ధుల జనాభా క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో వారికి నాణ్యమైన జీవన సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ పేర్కొన్నారు. ఇటువంటి తరుణంలో కీలకమైన కమ్యూనికేషన్ వ్యవస్థ, అవగాహన వ్యూహాలు ఉండటం ఎంతో ముఖ్యమన్నారు. వీటిపై ప్రజల్లో ఎంతో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే 640 మెడికల్ కాలేజీలు, ఆసుపత్రులు ఉన్నప్పటికీ.. అవయవ మార్పిడి సర్జరీ చేసే సదుపాయం కొన్నింటిలోనే ఉందని, వీటిని మరింత పెంచాలన్నారు.

## విచిత్ర ఆకారంలో గ్రహశకలం..

(మొదటిపేజీ తరువాయి)

మాదిరిగా ఉంది. దీని పొడవు 1600 అడుగులు కాగా.. వెడల్పు 500 అడుగులు ఉన్నట్లు, ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ పోలుస్తున్నారు శాస్త్రవేత్తలు. ఈ గ్రహ శకలం '2011 ఏజీ5' ఇటీవల ఫిబ్రవరి 3న భూమికి 1.1 మిలియన్ కిలోమీటర్ల దూరం నుంచి వెళ్లింది. 2011లో ఈ గ్రహశకలాన్ని కనుగొన్నప్పటికీ దీనికి సంబంధించి ఖచ్చితమైన కొలతలు, దాని ఉపరితలం వంటి వివరాలు తెలియలేదు. అయితే ప్రస్తుతం కాలిఫోర్నియాలోని బార్‌స్టో సమీపంలోని డీప్ స్పేస్ నెట్వర్క్ వద్ద ఉన్న అత్యంత శక్తివంతమైన 70 మీటర్ల వెడ్పన గోల్డ్‌స్టోన్ సోలార్ సిస్టమ్ రాడార్ యాంటెన్నా డిష్ ఈ పొడవైన గ్రహశకలం కొలతలను వెల్లడించింది. ఇప్పటివరకు ప్లానెటరీ రాడార్ పరిశీలించిన, భూమికి సమీపంలో ఉన్న 1040 ఖగోళ వస్తువుల్లో ఈ 2011 ఏజీ5నే అత్యంత పొడవైనదిగా శాస్త్రవేత్తలు వెల్లడించారు. గ్రహశకలం 2011 ఏజీ5 ప్రతి 621 రోజులకు ఒకసారి సూర్యుని చుట్టూ తిరుగుతుంది. 2040లో మరోసారి భూమికి సమీపంలోకి వస్తుంది. ఆ సమయంలో కూడా భూమి నుంచి సురక్షిత దూరం 6,70,000 మైళ్ల దూరం నుంచి ప్రయాణిస్తుంది.

## పాకిస్థాన్ ఇప్పటికే దివాలా తీసింది..

(మొదటిపేజీ తరువాయి)

లేదా దివాలా అంచుకు చేరిందని మీరు వినే ఉంటారు. నిజానికి అది (దివాలా) ఎప్పుడో జరిగిపోయింది. మనమిప్పుడు ఓ దివాలా తీసిన దేశంలో ఉన్నాం'' అని కార్యక్రమానికి హాజరైనవారిని ఉద్దేశిస్తూ ఖవాజా ప్రసంగించారు. దీనికి పరిష్కారం దేశంలోనే ఉందని చెప్పారు. పాకిస్థాన్ సమస్యలకు 'అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)' వద్ద పరిష్కారం లేదని తెలిపారు. పాకిస్థాన్‌లో చట్టం, రాజ్యాంగాన్ని ఎవరూ అనుసరించడం లేదని ఖవాజా అన్నారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితికి దేశ రాజకీయ నాయకులు, అధికార యంత్రాంగం, వ్యవస్థలే కారణమని తెలిపారు. తన జీవితంలో అత్యధిక సమయం ప్రతిపక్షంలోనే గడిపానని పేర్కొన్నారు. 32 ఏళ్లుగా రాజకీయాలు ఎలా భ్రష్టుపడుతున్నాయో ప్రత్యక్షంగా చూశానని వ్యాఖ్యానించారు. గత ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ.. రెండున్నరేళ్ల క్రితం పాకిస్థాన్‌కు ఉగ్రవాదులు వచ్చారన్నారు. అదే ప్రస్తుతం దేశంలో ఉగ్రవాదానికి కారణమవుతోందని తెలిపారు. శుక్రవారం కరాచీలో పోలీసు కార్యాలయంపై జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిన విషయం తెలిసిందే. విదేశీ మారక నిల్వలు మూడు బిలియన్ డాలర్లకు చేరాయి. ఈ నిధులు కేవలం 10- 15 రోజుల దేశ దిగుమతి అవసరాలకు మాత్రమే సరిపోతాయి.

## ఆ డీల్ విలువ రూ.2000 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

చేశారని.. అలాంటిది మా పార్టీని, చిహ్నాన్ని తీసుకోవడానికి ఎంత చెల్లించి ఉండాలో అంచనా వేయండి..? అంటూ ప్రశ్నించారు. శివసేన పార్టీ, ఎన్నికల గుర్తును సీఎం ఏక్ నాథ్ షిండే వర్గానికి కేటాయిస్తూ ఈసీ శుక్రవారం నిర్ణయం తీసుకుంది. అయితే దీనిపై కేంద్ర హోంమంత్రి సత్యమేవ జయతే అంటూ వ్యాఖ్యానించారు. అమిత్ షా చెప్పే దాన్ని సీరియస్‌గా తీసుకోలేదని.. న్యాయం, సత్యాన్ని కొనుగోలు చేసే వ్యక్తుల గురించి మనం ఏం చెప్పగలం? అంటూ సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. మహారాష్ట్రలో ఎవరు గెలిచారు, ఎవరు ఓడిపోయారనినేది సమయం వచ్చినప్పుడు చూపెడతాం అని.. ఇప్పుడే దీనిపై ఏం మాట్లాడం అని సంజయ్ రౌత్ అన్నారు. అయితే ఏక్ నాథ్ షిండే వర్గం ఈ విమర్శలను తోసిపుచ్చింది.

# రాజకీయం వేరు.. బంధుత్వం వేరు..!



(మొదటిపేజీ తరువాయి)

తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి. ఈ ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంత వైరం ఉంది. చంద్రబాబు పేరు వింటే చాలు విజయసాయి రెడ్డి తీవ్రంగా మండిపడతారు. అలాంటి విజయసాయి రెడ్డి ఇవాళ చంద్రబాబును కలిశారు. ఆప్యాయంగా మాట్లాడారు. రాజకీయం వేరు.. బంధుత్వం వేరు అనడానికి వీరిద్దరి కలియకే ఒక నిదర్శనం.. ఎందుకంటే తారాకరత్నకు ఎంపీ విజయసాయి రెడ్డి దగ్గర బంధువు.. అందుకే ఆయనకు నివాళులర్పించేందుకు వచ్చిన విజయసాయి రెడ్డి.. అక్కడే ఉన్న చంద్రబాబు పక్కన కూర్చొని కాసేపు మాట్లాడారు.. కారణం ఏదైనా వీరిద్దరూ కలిసి పక్కపక్కనే కూర్చొని మాట్లాడుకోవడం ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. వీరిద్దరి కలియకకు ప్రధాన కారణం ఏంటంటే..? సినీనటుడు నందమూరి తారకరత్న నిన్న రాత్రి బెంగుళూరులోని నారాయణ హృదయాలయ ఆసుపత్రిలో కన్నుమూశారు. ఇవాళ ఉదయం తారకరత్న పార్థీవదేహం హైదరాబాద్‌కు తీసుకు వచ్చారు. నగరంలోని మోకిల్లలోని తారకరత్న నివాసంలో పార్థీవదేహం ఉంచారు. తారకరత్నకు టీడీపీ చీఫ్ చంద్రబాబునాయుడు, ఆయన భార్య భువనేశ్వరి నివాళులర్పించారు. ఈ సమయంలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా అక్కడే ఉన్నారు. తారకరత్న భౌతికకాయం వద్ద నివాళులర్పించిన తర్వాత చంద్రబాబునాయుడు, విజయసాయిరెడ్డి పక్కపక్కనే కూర్చున్నారు. కొద్దిసేపు మాట్లాడుకున్నారు. నిత్యం ఉప్పు, నిప్పుగా ఉండే వీరిద్దరూ పక్కనే పక్కనే కూర్చుని మాట్లాడుకున్నారు. ఆ తరువాత చంద్రబాబునాయుడు మీడియాతో మాట్లాడారు. చంద్రబాబునాయుడు మీడియాతో మాట్లాడే సమయంలో సైతం.. ఎంపీ విజయసాయిరెడ్డి చంద్రబాబు పక్కనే ఉన్నారు. మీడియా సమావేశం ముగిసిన తర్వాత వెళ్లిపోయే ముందు చంద్రబాబునాయుడు విజయసాయిరెడ్డిని పిలిచి వెళ్తున్నట్టుగా చెప్పారు. ఇద్దరూ ఒకరికొకరు నమస్కారాలు చేసుకున్నారు. చంద్రబాబునాయుడు కారు దగ్గర టీడీపీ తెలంగాణ నేత రావుల చంద్రశేఖర్ రెడ్డి, విజయసాయిరెడ్డి కూడా మాట్లాడుకున్నారు.

# కోలుకుని తిరిగొస్తారని ఆశించాం

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): నటుడు నందమూరి తారకరత్న మృతి చాలా బాధాకరమని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ఆయన కోలుకుని తిరిగొస్తారని ఆశించామని చెప్పారు. హైదరాబాద్ లో తారకరత్న భౌతికకాయానికి నివాళులర్పించిన అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని ఉందని తారకరత్న తనతో చెప్పినట్లు తెలిపారు. ''చిన్న వయసులో తారకరత్న చనిపోవడం బాధేస్తోంది. కుటుంబం, అభిమానులు ప్రార్థించినా ఫలితం లేకుండా పోయింది. ఈనెల 22వ తేదీకి తారకరత్నకు 40 సంవత్సరాలు పూర్తి అవుతాయి. ఒక మంచి భవిష్యత్ ఉన్న వ్యక్తిని కోల్పోయాం. సినిమా రంగంలో ఒకే రోజు 9 సినిమాలు ప్రారంభోత్సవం చేసిన రికార్డు ఆయనది. 'అమరావతి' సినిమాలో నటనకు నంది అవార్డును సొంతం చేసుకున్నారు. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతో ఉండేవారు. ఈసారి ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆలోచన ఉందన్న అభిప్రాయాన్ని కూడా చెప్పారు. అవకాశం ఇద్దామనుకున్నాం.. దీనిపై సమయం వచ్చినపుడు మాట్లాడతానని ఆయనతో చెప్పాను. ఈలోపే తారకరత్న చనిపోవడం బాధాకరం. మనం ఎన్ని ప్రయత్నాలు చేసినా భగవంతుడు సహకరించాలి. కుటుంబ సభ్యులమంతా ఆవేదనలో ఉన్నాం. చిన్న వయసులో ఏ ఆశయాల కోసం పనిచేశారో వాటిని ముందుకు తీసుకెళ్లేలా అభిమానులు



కృషి చేయాలని కోరుకుంటున్నా. తారకరత్న పిల్లలను చూస్తే చాలా బాధగా ఉంది. భగవంతుడు ఆ కుటుంబానికి అన్నివిధాలా సహకరించాలి. మేము కూడా అండగా ఉంటాం. తారకరత్న ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా'' అని చంద్రబాబు అన్నారు.

# 27 నుంచి అసెంబ్లీ

అమరావతి, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముమూర్తం ఖరారైంది. ఈ నెల 27వ తేదీ నుంచి సమావేశాలు ప్రారంభించాలని నిర్ణయించినట్లు సమాచారం. 27వ తేదీన ఏపీ కొత్త గవర్నర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 28న సంతాప తీర్మానాలతో పాటుగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం పైన చర్చ ప్రారంభం కానుంది. తొలి రోజున గవర్నర్ ప్రసంగం ముగిసిన తరువాత బీఏసీ భేటీ జరగనుంది. అందులో సమావేశాలనిర్వహణ.. బిల్లులు.. అజెండాతో పాటుగా కీలకమైన బడ్జెట్ ప్రతిపాదించే తేదీపైన ప్రభుత్వం స్పష్టత ఇవ్వనుంది. మార్చి 3, 4 తేదీల్లో విశాఖ వేదికగా గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ సమ్మిట్ జరగనుంది. ఈ సమ్మిట్‌ను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవటంతో అందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మార్చి 1 నుంచి 5వ తేదీ వరకు సమావేశాలకు విరామం ఇవ్వాలని యోచిస్తున్నారు. తిరిగి మార్చి 6వ తేదీ నుంచి సమావేశాలు కొనసాగనున్నాయి. 13 పని దినాలు సమావేశాలు జరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ సారి బడ్జెట్ సమావేశాలకు ప్రాధన్యం ఉంది. ఎన్నికల ముందు పూర్తి స్థాయి బడ్జెట్ కావటంతో కీలక ప్రకటనలకు అవకాశం కనిపిస్తోంది. అదే సమయంలో ఈ నెల 23న మూడు రాజధానులకు సంబంధించి సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కోర్టు ఏం చెబుతుందనే దాని కి అనుగుణంగా అడుగులు వేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే విచారణ పైన సుప్రీంకు లేఖ రాసింది. హైట్ తగ్గిస్తారా?: అంబర్పేట పోలీస్ గ్రౌండ్స్లో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల ఆందోళన అన్ని అనుకూలిస్తే మార్చి 22న ఉగాది నాడు విశాఖలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ప్రారంభించేందుకు కసరత్తు జరుగుతోంది. అదే సమయంలో రాజధానుల బిల్లు పైన ప్రభుత్వం సిద్ధం అవుతోంది. కోర్టు తీర్పు ఆలస్యం అయితే ఏం చేయాలనే దాని పైన ప్రభుత్వం ప్లాన్ బీ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. మార్చి 9 లేదా 10న 2023-24 వార్షిక బడ్జెట్ ను సభలో ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లుగా సమాచారం. దీని పైన తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఈ సమావేశాల్లో రాజధానుల పైన నిర్ణయం కీలకం కానుంది. అదే విధంగా.. ఈ సమావేశాలకు కూడా టీడీపీ అధినేత చంద్రబాబు దూరంగా ఉండనున్నారు. అటు ఎమ్మెల్సీ ఎన్నికలు..ఇటు కేబినెట్ విస్తరణ ఉంటుందనే వార్తల నడుమ అసెంబ్లీ సమావేశాలు ఆసక్తిని పెంచుతున్నాయి. అసెంబ్లీ సమావేశాల పైన ప్రభుత్వం రేపు అధికారికంగా నిర్ణయం ప్రకటించే అవకాశం కనిపిస్తోంది.

# ఎస్ఆర్ఎంఐఎస్‌టీ వీసీకి అత్యంత ఉత్తమ గౌరవం

చెన్నై, ఫిబ్రవరి 19, మనం న్యూస్: ఎస్ఆర్ఎంఐఎస్‌టీ (ఎస్ఆర్ఎం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ) వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ సీ.ముత్తమిళ్ చెల్వన్‌కు నేషనల్ కాడెట్ కార్ప్స్‌కు అందజేసిన సేవలకు గాను గౌరవ కల్నల్ గుర్తింపు లభించింది. ఫిబ్రవరి 18, 2023న జరిగిన పిప్పింగ్ వేడుకల్లో ఆయనకు ఈ సత్కారం చేశారు. దీంతో ఎస్ఆర్ఎంఐఎస్టీ ఉన్నత స్థాయికి చేరుకుంది. ఎస్ఆర్ఎంఐఎస్టీలోని డాక్టర్ టీపీ గణేశన్ ఆడిటోరియంలో కరతాళ ధ్వనుల మధ్య ముఖ్య అతిథిగా విచ్చేసిన లెఫ్టినెంట్ జనరల్ ఎ.అరుణ్, వైఎస్ఎం ఎస్ఎం వీఎస్ఎం, జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఆఫ్ దక్షిణ భారత్ ఏరియా సంయుక్తంగా ర్యాంకును, బాడ్జిలను ప్రొఫెసర్ ముత్తమిళ్ చెల్వన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా కమాండర్ అతుల్ కుమార్ రస్తోగి డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఎన్‌సీసీ డైరెక్టరేట్ (టీఎన్, అండ్ ఏఎన్) విచ్చేశారు. లెఫ్టినెంట్ జనరల్ అరుణ్ మాట్లాడుతూ.. దేశీయతకు దేశానికి మధ్య గల తేడాను వివరించారు. దేశం భౌగోళిక సరిహద్దులను తెలియజేస్తుందని, దేశీయత ప్రజల గురించి చెబుతుంది. దేశీయత ద్వారా ప్రజలను సమైక్యత, కలయికల భావనను కలుగజేస్తుంది. భారతీయతను, జాతీయను తెలుపడానికి మనోగతం కలిగి ఉంది. అదే త్రివర్ణ పతాకం. జాతీయతను పెంపొందించడం నిరంతర ప్రక్రియ అని, అది అన్ని వర్గాలకు మేలు చేయాలి. జాతీయతను పెంపొందించడంలో ఎస్ఆర్ఎంఐఎస్టీ ప్రముఖ పాత్రను పోషిస్తోంది. దేశాన్ని శక్తివంతం చేసే సేవలకు గుర్తింపుగా ఈ గౌరవం లభించింది.కమాండర్ అతుల్ రస్తోగి మాట్లాడుతూ ఎన్సీసీ కార్యకలాపాలను ప్రోత్సహిచడంలో ఎస్ఆర్ఎంఐఎస్టీ కార్యక్రమాలను చేపడుతోందని, మరెన్నో ప్రశంసలకు అర్హత కలిగి ఉంది. అఖిల భారత స్థాయిలో బెస్ట్ క్యాడెట్ అవార్డులను గెలుచుకుని గర్వించదగ్గ స్థాయికి చేరుకుంది. ఎస్ఆర్ఎంఎస్టీ నుంచి దాదాపు 40 మంది విద్యార్థులు సాయుధ దళాలలో చేరారు. జీవితంలో ప్రతి ఒక్కరికి కలిగి ఉండాల్సిన లక్షణాలు అవగాహన, సమానత్వం, ధైర్యం, క్రమశిక్షణా, ఆలోచనా సరళి. ఇంకా ఎదుటి వ్యక్తి సామర్థ్యాలను, బలమైన అంశాలను తెలుసుకోగలిగే వ్యూహాత్మకత ఉండాలి. జీవితంలో వివిధ అవసరాలను సమానంగా కలిగి ఉండాలి. క్రమశిక్షణ కూడా జీవితంలో అవసరమైన లక్షణం. వాటిని క్రమపద్ధతిలో అనురించడంతో జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు. సరైన ఆలోచనా సరళి కూడా జీవితాన్ని మంచి మార్గంలో నడిపిస్తుంది.ప్రొఫెసర్ ముత్తమిళ్ చెల్వన్ మాట్లాడుతూ తనను ఈ గౌరవం దక్కినందుకు గర్వపడుతున్నాను, దీనిని తన సంస్థకు అంకితం చేస్తున్నాను. సాయుధ దళాలకు భాగస్వామిని అయ్యే అవకాశం లేకపోయినా, తనకు ఈ రంగంపై ఆసక్తి ఉంది. ఈ అవార్డు ఇచ్చిన ప్రోత్సాహం భవిష్యత్తులోను తన సేవలను కొనసాగిస్తాను. ప్రొఫెసర్ ముత్తమిళ్ చెల్వన్ ఎస్ఆర్ఎంఎస్టీకి ఐదవ వైస్ చాన్సలర్ దాదాపు 35సంవత్సరాలుగా సంస్థలకు సేవలందిస్తున్నారు. డాక్టర్ సీ.ముత్తమిళ్ చెల్వన్ ఎస్ఆర్ఎంలో ఫిజిక్స్ విభాగంలో లెక్చరర్‌గా చేరారు. ఆయన తన సామర్థ్యాలతో అంచెలంచెలుగా ఎదిగారు. ఎస్ఆర్ఎంఎస్టీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.పొన్నుస్వామి, ప్రొ వైస్ చాన్సలర్ ఎస్ఆర్ఎం మెడికల్ కాలేజీ హాస్పిటల్ అండ్ రీసెర్చి లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ ఎ.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నేతలకు చిత్తశుద్ధి లేదు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): ఏపీలో బీజేపీ వర్సెస్ వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరుకుంటోంది. అందునా శివరాత్రి వేళ ఒక పోస్టర్ వివాదం రెండు పార్టీ నేతల మధ్య వైరాన్ని మరింత రాజేసింది. తాజాగా దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ బీజేపీ నేతల తీరుపై మండిపడ్డారు. హిందూ ధర్మాన్ని రాజకీయంగా వాడుకుంటూ బీజేపీకి చెందిన రాష్ట్ర నాయకులు, జాతీయ నాయకులు రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ మంత్రి మెట్టు సత్యనారాయణ అన్నారు. శ్రీశైలం నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్న అయన మీడియాతో మాట్లాడారు. హిందూత్వం గురించి గానీ హిందూ దేవుళ్ళ గురించి గానీ బీజేపీ నాయకులకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని తెలిపారు. చంద్రబాబునాయుడు హయాంలో చంద్రబాబు క్యాబినెట్‌లో దేవాదాయ శాఖ మంత్రి పనిచేసిన బీజేపీ నేతలు 40 గుళ్ళని అన్యాయంగా, అక్రమంగా కూల్చి వేస్తే హిందూత్వం ఏమైపోయిందని ప్రశ్నించారు. నెల రోజుల ముందు నుండి శివాలయాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా జరగాల్సిన కార్యక్రమాల పట్ల ఎంతో శ్రద్ధ తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ సంవత్సరం శివరాత్రి మహోత్సవాల్లో ఎక్కడా కూడా చిన్న సమస్య లేకుండా సంతోషంగా ఘనంగా జరుపుకున్నామని అన్నారు. రాష్ట్ర



ముఖ్యమంత్రి ఓచిన్న పిల్లవాడికి పాలుపట్టిస్తున్న దృశ్యాన్ని రాజకీయం చేయడం ఎంత దుర్మార్గం అన్నారు. హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవడంలో హిందూ ధర్మాన్ని కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని మంత్రి అన్నారు.

## శివరాత్రి పోస్టర్ చిచ్చు..

(మొదటిపేజీ తరువాయి)

చెప్పాలన్నారు. బీజేపీ దిగజారుడు, వక్రీకరణలకు పాల్పడుతోందని ఆరోపించారు. డబుల్ తత్వాలు, తప్పుడు విధానాలు తమవి కావన్నారు. గుడులను కూల్చి ధర్నా చేసే సంస్కారం వాళ్లదని పేర్కొన్నారు. ఎంపీ జీవీఎల్ అందరికంటే మేధావా? ఎమ్మెల్సీ ఎన్నికల్లో 200 శాతం విజయం తమదేనన్నారు. దీనిని రెఫరెండంగా తీసుకుని హడావిడి చేయాల్సినంత అవసరం లేదని హితవు పలికారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉల్లంఘనలకు పాల్పడ్డామనేది అర్థంలేని ఆరోపణలని తేల్చి చెప్పారు. ఏయూ వైస్ ఛాన్సలర్ పాల్గొన్నారనే దానికి ఎటువంటి ఆధారాలు లేవన్నారు. ఉల్లంఘన జరిగితే ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందన్నారు.

మరోవైపు.. బీజేపీ ఆఫీసులో శివరాత్రి పోస్టింగ్‌పై బీజేపీ నిరసన వ్యక్తం చేసింది. ప్లకార్డులుతో నిరసనలో పాల్గొన్న ఎంపీ జీవీఎల్.. శివరాత్రి సందర్భంగా సీఎం జగన్ పెట్టిన పోస్ట్ హిందువుల మనోభావాలకు వ్యతిరేకంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ బీసీ హాస్టల్స్‌లో విద్యార్థులు, పిల్లలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని.. వాటిని ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. హిందువులను కించపరిచే విధంగా ఆ పోస్ట్ ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న హాస్టల్స్ సమస్యలను ముందు పరిష్కారించండని డిమాండ్ చేశారు. సీఎం జగన్ హిందువులకు క్షమాపణ చెప్పాలన్నారు. వైసీపీ ప్రచారాలు, ఆర్భాటాలు మానుకోవాలన్నారు.

## రాష్ట్రంలో కొత్తగా 875 రోడ్ల పునరుద్ధరణ

(మొదటిపేజీ తరువాయి)

యుద్ధ ప్రాతిపాదికన పునరుద్ధరించేందుకు ప్రభుత్వం సిద్ధమైందని చెప్పారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ఫుల్ డెప్త్ రిక్లమేషన్(ఎఫ్‌డీఆర్) టెక్నాలజీతో రోడ్ల నిర్మించాలని నిర్ణయించిందని, ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా గుంటూరు జిల్లాల్లో ఎఫ్‌డీఆర్ టెక్నాలజీతో వెయ్యి కిలో మీటర్ల మేర రోడ్లు నిర్మించారని సిఎం జగన్ మోహన్ రెడ్డి ఇటివల సంబందిత అధికారులను ఆదేశించారని అన్నారు..గతంలో రోడ్ల పునరుద్ధరణ నిధులను తెలుగుదేశం ప్రభుత్వం పసుపు కుంకుమ ఫథకానికి మళ్లిచిందనన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో పెట్టుబడులకు ఏపీ స్వర్గధామంగా మారిందని తెలిపారు. రాష్ట్రం గత మూడేళ్ల కాలంలో రూ.3.2 లక్షల కోట్లు పెట్టుబడులను ఆకర్షించిదని ఆయన చెప్పారు..పలు అంశాలపై ఆదివారం సోషల్ మీడియాలో విజయసాయిరెడ్డి స్పందించారు.

## టీడీపీలోకి కన్నా..!

(మొదటిపేజీ తరువాయి)

డిసెంబరులో కన్నా లక్ష్మీనారాయణను జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కలవడంతో.. కన్నా జనసేనలో చేరే అవకాశాలున్నాయంటూ ప్రచారం జరిగింది. అయితే, బీజేపీకి రాజీనామా చేశాక కన్నా టీడీపీ వైపే మొగ్గు చూపినట్టు తెలుస్తోంది.

## చిన్నారి రేవతి మరణం బాధించింది

అమరావతి, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): నాలుగేళ్ల కిందట నేను పోరాట యాత్ర చేస్తున్న సందర్భంలో విశాఖ నగరంలో కలిసిన చిన్నారి ఎస్.రేవతి శివైక్యం చెందిందన్న బాధాకర విషయం నా మనసును తీవ్రంగా కలచివేసింది. పుట్టుకతోనే అతి భయంకరమైన మస్కులర్ డిస్ట్రోపి వ్యాధితో జన్మించిన రేవతి ఒక్క అడుగు కూడా నడవలేని స్థితిలో ఉండేది.. నాలుగేళ్ల కిందట నన్ను ఆ చిన్నారి కలిసేనాటికి ఏడెనిమిదేళ్ళ వయస్సు ఉంటుందనుకుంటా. అటువంటి ఆరోగ్య స్థితిలో కూడా చదువుకుంటూ, సంగీతం నేర్చుకుంటూ ఆ చిన్నారి చూపిన మానసిక ధైర్యం నన్ను అబ్బురపరచింది. కొన్ని భక్తి గీతాలు కూడా నా ఎదుట పాడి నన్ను ఎంతో ఆశ్చర్యపరిచింది. ఆమెకు నేను ఇచ్చిన మూడు చక్రాల బ్యాటరీ సైకిల్ పై పాఠశాలకి కూడా వెళ్తుందని, భగవద్గీతలోని 750 శ్లోకాలను కంఠస్థం చేసిందని తెలిసి చాలా ఆనందించాను, అయితే తనకున్న వ్యాధి కారణంగా ఆ చిన్నారి 12 ఏళ్లకే శివైక్యం చెందడం చాలా బాధాకరం. తుది శ్వాస విడిచే సమయంలోనూ భగవన్నామ స్మరణ చేస్తూనే ఉన్న వీడియో మనసును కలచివేసింది. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. పుట్టినప్పుడే ఆమె ఎక్కువ కాలం బతకడం కష్టం అని డాక్టర్లు చెప్పినా, 12 ఏళ్లపాటు కంటికి రెప్పలా కాపాడుకున్న రేవతి తల్లిదండ్రులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా అన్నారు పవన్ కళ్యాణ్. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. చిన్నారితో ఉన్న ఫోటో విడుదల చేశారు పవన్ కళ్యాణ్.

## నార్సింగిలో దారుణం..

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో మహిళలపై అత్యాచారాల నివారణకు ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటున్నా ఫలితం లేకుండా పోతోంది. ఒకప్పుడు రాబడి జరిగింది లక్షల్లో దోచుకున్నారు అనే రోజులు పోయారు. ఇప్పుడు దుండగులు వారి దారి మార్చారు. డబ్బులు నగలతో దోచుకోవడంతో పాటు ఇప్పుడు మహిళలపై అత్యాచారానికి పాల్పడుతున్నారు. ఇలాంటి ఘటనే నార్సింగిలో చోటుచేసుకుంది. ఓ వివాహితపై అత్యాచారం నగరాన్ని ఉలిక్కి పడేలా చేసింది. దీంతో నగరప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. రంగారెడ్డి జిల్లా నార్సింగిలో దుండుగులు ఓ వివాహిత మహిళపై అత్యాచారం చేసిన ఘటన పోలీసులకు సవాల్‌గా మారింది. పీరం చెరువు గ్రామం వద్ద ఓ వివాహిత కనిపించడంతో.. రాబరి గ్యాంగ్ అక్కడకు వచ్చారు. ఆమె ఒక్కటే ఉండడం గమనించి ఆమె వద్ద ఉన్న బంగారాన్ని దొంగతనం చేద్దామనుకున్నారు. అనంతరం ఆ వివాహితను బలవంతంగా వివాహితను కారులో ఎక్కించుకొని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. తన వద్ద వున్న మొబైల్ తీసుకుని స్విచ్ ఆఫ్ చేశారు. ఆమెను బలవంతంగా మద్యం తాగాలని అనడంతో ఆమె ఒప్పుకోలేదు. దీంతో దుండగులు నోరు పట్టుకుని మద్యం తాగించారు. మద్యం తాగడంతో వివాహిత మత్తులోకి వెళ్లింది. ఇదే అలుసుగా భావించిన దుండగులు ఆమెపై ఒకరి తరువాత మరొకరు ఆత్యాచారానికి పాల్పడ్డారు. ఒకే చోట కారు ఉంటే ఎవరికైనా అనుమానం వస్తుందని ఆ మహిళను చాలా సేపు కారులో తిప్పుతూ ఆత్యాచారం చేశారు. అర్ధరాత్రి కావడంతో ఆమహిళను మత్తులోనే ఉండటంతో.. గండిపేట వద్ద వదిలి అక్కడినుంచి జారుకున్నారు. కొన్ని గంటల అనంతరం వివాహిత మత్తులో నుండి కొలుకుంది. తను ఎక్కడ ఉన్నానో కళ్లు తెరిచూసుకుని తన వద్ద వున్న ఫోన్ ఆన్ చేసి తన భర్తకు బాధితురాలు ఫోన్ చేసి సమాచారం ఇచ్చింది. దీంతో.. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని లేవలేని స్థితిలో ఉన్న భార్యను భర్త ఇంటికి తీసుకొని వచ్చాడు. కాసేపు తరువాత తనపై జరిగిన ఘోరాన్ని భర్తకు వివరించింది. ఈవిషయాన్ని భర్త నార్సింగీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న నార్సింగీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. స్థానికంగా ఉన్న సీసీ టీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షలు

అమరావతి, ఫిబ్రవరి 19 (మనం న్యూస్): ఏపీలో ప్రశాంతమైన వాతావరణంలో ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షలు ముగిసాయి. రాష్ట్ర వ్యాప్తంగా 411 పోస్టులను భర్తీ చేసేందుకు పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ కి అనూహ్య స్పందన లభించిన సంగతి తెలిసిందే. ఈ రోజు ప్రిలిమినరీ పరీక్షలు ఏపీ వ్యాప్తంగా 291 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించింది.. ఉదయం మొదటి పేపర్, మధ్యాహ్నం రెండో పేపర్ కు 88 శాతం మంది అభ్యర్థులు హాజరై పరీక్షలు రాశారు.. 411 పోస్టులకు 1,71,936 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే, 1,51,243 మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు.. నేడు ఉదయం 11 గంటల్లోపు రెండు పేపర్లకు సంబంధించి పోలీసు నియామక మండలి కీ విడుదల చేయనుంది.. వాటిపై అభ్యంతరాలను ఈ నెల 23వ తేదీ లోపు తెలపాలని అభ్యర్థులను సూచించింది.

## ఎం ఎల్ సి ఎన్నికలకు సంబంధించి సందేహాలు నివృత్తికి, ఫిర్యాదుల కొరకు హెల్ప్ డెస్క్ మరియు కాల్ సెంటర్ కు సంప్రదించండి

**- హెల్ప్ డెస్క్ నెం.08572-242777, కాల్ సెంటర్ నెం 1950**

**-: రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్**



చిత్తూరు, ఫిబ్రవరి 19, మనం న్యూస్ : ప్రకాశం - నెల్లూరు - చిత్తూరు నియోజకవర్గాల ఉపాధ్యాయుల, పట్టభద్రుల మరియు స్థానిక సంస్థల ఎం ఎల్ సి ఎన్నికలు - 2023 కు సంబంధించి అభ్యర్థులు, ఓటర్లు తమ సందేహాల నివృత్తికి లేదా సమస్యలను ఫిర్యాదు చేయుటకు గానూ ఎన్నికల హెల్ప్ డెస్క్ మరియు కాల్ సెంటర్ కు సంప్రదించవచ్చునని జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారి యం. హరి నారాయణన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎం ఎల్ సి ఎన్నికలకు సంబంధించి అభ్యర్థులు మరియు ఓటర్లు తమ సందేహాలు మరియు ఫిర్యాదు నమోదు కొరకు ఈ హెల్ప్ డెస్క్ కు కాల్ సెంటర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, 24ఇ7 హెల్ప్ డెస్క్ నెం.08572-242777, కాల్ సెంటర్ నెం 1950 లని ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యర్థులు మరియు ఓటర్లు తమ సందేహాల నివృత్తికి మరియు ఫిర్యాదు నమోదు కొరకు ఈ హెల్ప్ డెస్క్ కు కాల్ సెంటర్ లకు ఫోన్ చేయవచ్చునని తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం..

బంగారుపాళ్యం, ఫిబ్రవరి 19, మనం న్యూస్ : బంగారుపాలెం లోని మండలంలోని ఉచితఅరవింద్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో 22వ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి వైద్య శిబిరం చేస్తున్నట్లు చిత్తూరు మాజీ శాసనసభ్యులు అ.జా. వెంకటేశ్వర చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ముఖ్య అతిథిగా ఏఆర్ఏ వీఐఎన్డిహెచ్ హాస్పిటల్ తిరుపతి వారి ఆధ్వర్యంలో బంగారుపాలెం మండలం ఎంపీసీ నాయుడు పార్క్ ఆవరణంలో వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నేడు సచివాలయ కన్వీనర్లుకు గృహ సారథులకు శిక్షణా కార్యక్రమం...



రామకుప్పం, ఫిబ్రవరి 19, మనం న్యూస్ : రామకుప్పం మండలంలో సచివాలయ కన్వీనర్లకు గృహ సారథులుగా ఎంపికైన వారికి నేడు సోమవారం ఉదయం 9.30 గంటలకు శ్రీశక్తిభవనం వద్ద చేతివృత్తుల గిడ్డంగిలో చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్ నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు ఎం. రెడ్డెప్ప ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం జరుగుతుందని మండల వై. సి. పి అధ్యక్షుడు బాబురెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి సర్పంచులు ఎం. పి. టి. సి లు మరియు సచివాలయ గృహ సారథులుగా ఎంపికైన వారు అన్ని గ్రామ పంచాయితీ పార్టీ పంచాయితీ గ్రామ వాలంటీర్లు ఎం. పి. పి, జడ్. పి. టి. సి , కోఆప్షన్ రెస్కో ఏ. ఎం. సి సింగల్ విండో చేర్మెన్లు డైరెక్టర్లు, వార్డుమెంబర్లు, పంచాయతీ పార్టీ ప్రెసిడెంట్లు, మాజీ చైర్మన్లు , సభ్యులు, కో- ఆప్షన్ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీలోని వివిధ హోదాలలోని వై. ఎస్సార్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోషల్ మీడియా మిత్రులు , కార్యకర్తలు, అభిమానులు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మల్లన్న సన్నిధిలో అమెరికా రమణారెడ్డి



కురబలకోట, ఫిబ్రవరి 19, మనం న్యూస్: అమెరికాలోని ప్రముఖ డీవీఆర్సాఫ్టెక్ ఐఎన్సీ కంపెనీ సీఈఓ అండ్ చైర్మన్ దేవులపల్లె రమణారెడ్డి శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం అంగళ్లు దగ్గరున్న మల్లయ్యకొండను సందర్శించారు. ఆలయ కమిటీ చైర్మన్ కాకర్ల కృష్ణమూర్తి మంగళ వాయిద్యాలతో స్వాగతించారు. ప్రత్యేక దర్శనం ద్వారా పూజలు నిర్వహించారు. స్వామి సన్నిధిలో కొంత సేపు గడిపారు. ఆయనకు ఆలయ కమిటీ శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించింది. అనంతరం ఆయన కొండ పరిసరాలను పరిశీలించారు. ఆనందం వ్యక్తం చేశారు. రమణారెడ్డి మాట్లాడుతూ మల్లయ్యకొండ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తానన్నారు. ఈ కొండ మరింత అభివృద్ధి చెందుతుం దన్నారు. పరిసరాలు ఆహ్లాదకరంగా ఉన్నాయన్నారు. దేవుని యందు భయ భక్తులు కలిగి జీవించాలన్నారు. మనశ్శాంతికి మించిన సంపద లేదన్నారు. ఆలయాలు ఆధ్యాత్మికతకు, ప్రశాంతతకు నిలయాలన్నారు. ఈ పోటీ ప్రపంచంలో మనిషిలో వ్యతిరేక, ప్రతి కూల ఆలోచనలు ఎక్కువవుతున్నాయన్నారు. ఆధ్యాత్మిక చింతన అవసరమన్నారు. పదిమందికి మేలు చేయడంతో పాటు చేతనైన సాయం చేస్తూ జీవితాన్ని సార్ధకత చేసుకోవాలన్నారు. ఆధ్యాత్మిక చింతన కల్గిన వారి జీవితం సాఫీగా సాగుతుందన్నారు. ఇచ్చి పుచ్చుకోవడం వల్ల బంధుత్వాలు, బాంధవ్యాలు బలపడతాయన్నారు. అనుభ వజ్ఞులైన పెద్దలను గౌరవించాలన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా బాగుండాలని సుఖశాంతులతో గడపాలని స్వామి వేడుకున్నట్లు తెలిపారు.

## తారకరత్న చిత్రపటానికి నివాళర్పించిన టి. డి.పి నేతలు...



రామకుప్పం, ఫిబ్రవరి 19, మనం న్యూస్: నందమూరి తారకరత్న ఆదివారం మరణించడంతో రామకుప్పం టి. డి. పి కార్యాలయంలో ఆపార్టీ నేతలు తారకరత్న చిత్రపటానికి పూజలు నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ జనవరి 27 తేదీ కుప్పం నుండి పాదయాత్ర ప్రాంభానికి హాజరైన సినీనటుడు నందమూరి తారకరత్న గుండెపోటు రావడంతో హుటాహుటిన బెంగళూరు నారాయణ వృధాలయ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మరణించడంతో రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ నేతలు ఆయన ఆత్మకి శాంతిచేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో మండల టి డి. పి అధ్యక్షుడు ఏ. ఆనందరెడ్డి సి. ఆంజనేయరెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు మునస్వామి నరసింహులు టి. ఆదిల్ బి. ఎస్ మంజునాథ్ వెంకటరమణ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశంలో మాజీ మంత్రి గుమ్మడి కుతూహలమ్మ మృతికి సంతాపం

**-రానున్న వేసవిని దృష్ట్యా తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు**

**-డిప్యూటీ సి ఎం, రాష్ట్ర విద్యుత్ అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మాత్యులు**







చిత్తూరు, ఫిబ్రవరి 19, మనం న్యూస్ : రానున్న వేసవిని దృష్ట్యా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎక్కడ తాగునీటి ఎద్దడి లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని గౌ.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఎక్సైజ్ శాఖమాత్యులు కె. నారాయణస్వామి,గౌ.రాష్ట్ర అటవీ విద్యుత్ పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భగనుల శాఖ మాత్యులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జెడ్ పి లోని సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. సభ ప్రారంభం కాగానే తొలుతగా చిత్తూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రివర్యులు గుమ్మడి కుతూహలమ్మ మృతికి సంతాపంగా మంత్రివర్యులు, జెడ్ పి చైర్మన్, చిత్తూరు ఎం ఎల్ ఏ ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ సురేష్, చిత్తూరు నగర మేయర్ అముద, జెడ్ పి వైస్ చైర్మన్ లు ధనుంజయ రెడ్డి, రమ్య లు, జెడ్ సి సి ఈ ఓ ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధికారులు, జడ్పిటిసి, ఎంపీపీ సభ్యులు, రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం సాధారణ సర్వ సభ్య సమావేశంలో భాగంగా మంత్రులు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రానున్న వేసవిలో ప్రజలకు త్రాగునీటికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. త్రాగునీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి వ్యవసాయ బోర్లతో టై అప్ అండ్ ట్రాన్స్పోర్ట్ ద్వారా ట్యాంకర్ లతో నీటి సరఫరా కు ఏర్పాట్లు చేయాలన్నారు. మండల స్థాయిలోని అధికారులు గ్రామాల పరిస్థితులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశం లో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# కైలాసగిరి రావణబ్రహ్మ వాహనంపై భక్తులకు దర్శన భాగ్యం కల్పించిన ముగిలేశ్వరుడు

బంగారుపాలెం, ఫిబ్రవరి 19, మనం న్యూస్: బంగారుపాలెం మండలంలోని మొగిలి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం ఉదయం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆదివారం. ఆలయ సాంప్రదాయపకరం ఆలయం వంశపార ధర్మకర్త ఎంబి విజయకుమార్. కార్యనిర్వహణ అధికారి మునిరాజు. వారి ఆధ్వర్యంలో ఆలయాల శుభ్రపరిచి ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దండుపాని గురువులు. సుబ్రహ్మణ్యం గురువులు. సోమేశ్వర గురుకులం. అష్టేశ్వర్ గురుకులు.వారి ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. మొగలేశ్వర స్వామి ఆలయానికి మండలంలోని బంగారుపాళ్యం. ఇందిరమ్మ కాలనీ. తగ్గువారు పల్లి. బీసీ కాలనీ. కేజీ సత్రం. గుండ్ల కట్ట మించి. సంక్రాంతి పల్లి. మహాస ముద్రం. పలమనేరు. వీకోట. బైరెడ్డిపల్లి. గంగవరం. శాంతిపురం. మదనపల్లి. పుంగనూరు. చౌడేపల్లి. చిత్తూరు. తిరుపతి. జిల్లా గాని జిల్లా తమిళనాడు. కర్ణాటక. రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు అభిషేకాలు జరుపుకున్నారు ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది మధు. కుమార్. బాలాజీ. పలువురు అన్ని వసతులు ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు పసుపు కుంకుమ ప్రసాదాలు అందజేశారు.శేష వాహనంపై ఊరేగిన మొగులేశ్వరుడు.... మొగిలి ఆలయంలో రాత్రి 8 గంటల ప్రాంతంలో ఆ దేవదేవుడైన మొగలేశ్వర స్వామి శేష వాహనంపై ఆలయ చుట్టుపక్కల భక్తులకు దర్శన భాగ్యము కనిపించారు. ఆలయానికి మూడు నాలుగు వీధిలో స్వామి అమ్మవార్లకు భక్తులు కర్పూర హారతులు నిర్వహించారు. నాలుగు మూడు వీధిలో భక్తులకు దేవదేవుడైన శ్రీ ముగిలేశ్వర స్వామి దర్శన భాగ్యం కల్పించారు శేష వాహనానికి ఉభయదారులుగా పలమనేరు కు చెందిన సుధారాణి వెంకట్ రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.







# ఘనంగా అనంతాళ్వారు 969వ అవతారోత్సవం

తిరుమల, ఫిబ్రవరి 19, మనం న్యూస్: శ్రీవైష్ణవ భక్తాగ్రేసరుడు, ఆళ్వారులలో ప్రముఖుడైన అనంతాళ్వారు 969వ అవతారోత్సవం తిరుమలలోనిఅనంతాళ్వార్తోటలో (పురశైవారి తోట) ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అనంతళ్వారు వంశీకులు ''నాలాయిర దివ్యప్రబంధ గోష్ఠిగానం'' నిర్వహించారు.

ఈ సందర్భంగా తిరుమల పెద్దజీయర్స్వామి అనుగ్రహభాషణం చేస్తూ 102 ఏళ్ళ సుదీర్ఘ జీవన ప్రస్థానంలో స్వామివారికి పుష్పకైంకర్యాన్ని ప్రారంభించిన వైష్ణవ భక్తాగ్రేసరుడు అనంతాళ్వార్ అని కొనియాడారు. అనంతాళ్వారు వంశీకులు గత కొన్ని దశాబ్దాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించడం ముదావహమన్నారు.అనంతరం తిరుమల చిన్నజీయర్స్వామి అనుగ్రహభాషణం చేస్తూ తిరుమలలో వివిధ రకాల సుగంధభరిత పుష్పాల మొక్కలతో కూడిన పుష్పాల తోటను ఏర్పరచి, తన జీవితాన్ని భగవంతుని పాదాలవద్ద పుష్పంగా సమర్పించుకున్నారని ఆనంతాళ్వార్ జీవిత వైశిష్ట్యం గురించి వివరించారు.పుస్తకావిష్కరణలుఈ సందర్భంగా హైదరాబాదుకు చెందిన శ్రీమతి బసవరాజు విజయలక్ష్మి రచించిన భక్తి - ముక్తి అనే పుస్తకాన్ని, అనంతాళ్వార్ పై మరో కన్నడ పుస్తకాన్ని పెద్దజీయర్ స్వామి ఆవిష్కరించారు. ఇందులో అనంతాళ్వార్ తిరుమల శ్రీవారికి చేసిన కైంకర్యం తదితర వివరాలను కూడా పొందుపరిచారు.ఈ సందర్భంగా వేంకటాచల ఇతిహాసమాల, రామానుజులవారి తిరుమల యాత్ర, స్వామి పుష్కరిణి వైభవం, శ్రీ రామాయణ కాలక్షేపం, తిరుమలనంబి-తన్నీర ముదు ఉత్సవం, మూలవర్ల తిరుమంజనం - తిరునామం,తిరుమలలో రామానుజ సన్నిధి ప్రతిష్ఠ, సహస్రనామార్చన వైభవం, తిరుమ లలో జీయర్ మఠం స్థాపన, శ్రీవారి సుప్ర భాతం- ఏకాంత సేవ, తిరుమలలో దివ్యప్రబంధ క్రమం, తిరుమలలో పుణ్య తీర్థాలు తదితర అంశాలపై వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పండితులు ఉపన్యసించారు.ఈ కార్యక్రమంలో అనంతాళ్వార్వంశీకులు తాతాచార్యులు, టిటిడి ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రాం అధికారి విజయ లక్ష్మి, ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.





# పురుషామృగవాహనంపైశ్రీ సోమస్కందమూర్తి





తిరుపతి(టీటీడీ),ఫిబ్రవరి 19, మనం న్యూస్: తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్స వాల్లో తొమ్మిదో రోజైన ఆదివారం ఉదయం కామాక్షి సమేత శ్రీ సోమస్కంధమూర్తిపురుషామృగవాహనంపై అనుగ్రహించారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. విశేషంగా భక్తులు వాహన సేవకు విచ్చేసి కర్పూర హారతులు సమర్పించారు. తెల్లవారుజామున 12 నుండి ఉదయం 4 గంటల వరకు లింగోద్భవకాల అభిషేకం నిర్వహించారు. ఉదయం సుప్రభాతం అనంతరం అభిషేకం చేశారు. ఉదయం 7 గంటల నుండి భక్తులకు సర్వదర్శనం ప్రారంభమైంది. ఉదయం 10.30 గంటల నుండి స్నపన తిరుమంజనం (పవిత్రస్నానం) శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమస్కందమూర్తి,కామాక్షి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, గంధం, పన్నీరు, విభూదితో స్నపనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్ర బాబు, ఏఈఓపార్థసారధి, సూపరింటెండెంట్భూపతి, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు రవికుమార్,బాలకృష్ణ, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.



## భైరవకాలనీ గిరిజన పిల్లలకు విద్యాసామాగ్రి పంపిణీ

**-అధ్యక్షులు మునిశేఖర్**



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 19, మనం న్యూస్: యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి మండలం వేడాం పంచాయితీ భైరవ ఎస్టీ కాలనీ పిల్లలకు నోట్ బుక్స్,పలకలు,పెన్నులు, పెన్సిల్, బలపం ప్యాకెట్, పౌడర్ డబ్బా,దువ్వెన,జడ రిబ్బన్,రబ్బర్, మెండర్ లు పంపిణీ చేయడం జరిగిందని యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మునిశేఖర్ గారు తెలిపారు.ఈ సందర్భంగా మునిశేఖర్ మాట్లాడుతూ ఎస్టీ కాలనీలో ఉన్న పిల్లలకు ప్రతీ ఒక్కరు సపోర్ట్ చేయాలని,పిల్లలు చదువు కోవడానికి అన్నీ విధాలా దాతలు సహాయం చేయాలని కోరారు,గిరిజన పిల్లలు చదువుకుంటేనే గిరిజనులు అభివృద్ధి చెందుతారని తెలిపారు. ఎస్టీ కాలనీలో ఉన్న పిల్లలందరు బాగా చదువుకొని అన్నీ రంగాలలో ముందుండాలనేదే యువనేస్తం అసోసియేషన్ లక్ష్యం అని తెలిపారు.అందులో భాగంగానే మా వంతు సహాయంగా పిల్లలకు సాయంత్రం పూట బడులు నిర్వహించి వాళ్ళకి కావాల్సిన విద్యాసామాగ్రిని అందిస్తున్నామని తెలిపారు,గిరిజన పిల్లలకు సహాయం చేయడానికి ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువనేస్తం అసోసియేషన్ సభ్యులు వెంకటేష్,ట్యూషన్ టీచర్ నాగమణి,మరియు ఎస్టీ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మారెళ్ళ బత్తమ్మకు బొల్లినేని ఘన నివాళి



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 19, మనం న్యూస్: మృతి చెందిన మారెళ్ళ బత్తమ్మ మృతదేహానికి మాజీ సర్పంచ్,పారిశ్రామికవేత్త అయినటువంటి బొల్లినేని జగన్నాధం నాయుడు ఘన నివాళులర్పించారు.శ్రీకాళహస్తి మండలంలోని వేలవేడు పంచాయతీ,మాదమాల గ్రామానికి చెందిన మారెళ్ళ బత్తమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న బొల్లినేని జగన్నాధం నాయుడు మాదమాల గ్రమానికి చేరుకొని, మారెళ్ళ బత్తమ్మ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## తారకరత్న మృతికి అశ్రునివాళి



వి కోట, ఫిబ్రవరి 19, మనం న్యూస్: ప్రముఖ సినీ నటుడు తెలుగుదేశం పార్టీ క్రియాశీలక నేత నందమూరి తారకరత్న (39) హఠాత్ మరణానికి వి కోట మండల తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అశ్రు నివాళులర్పించారు. స్థానిక ఎన్టీఆర్ కూడలిలో నందమూరి తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం వారు చేసిన కృషిని కొనియాడారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్ర ప్రారంభోత్సవం రోజు కుప్పంలో గుండెపోటుకు గురై బెంగళూరులోని నారాయణ హృదయాలయలో చికిత్స పొందుతూ వారు మరణించడాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. నందమూరి తారకరత్న ఆశయ సాధన కోసం తామంతా కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్, ధీరజ్, శబరీష్, సర్పంచ్ విశ్వనాథ్, రాము,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వాస విధేయతలు క్రైస్తవ్యానికి రెండు కళ్ళు

**-శ్రీహరికోట సైంటిస్టు వర ప్రసాద్**



కురబలకోట, మనం న్యూస్ : విశ్వాస విధేయతలతో దేవుని ఆశీర్వాదం లభిస్తుందని శ్రీహరికోట అంతరిక్ష పరిశోధన కేంద్రం (షార్) మాజీ జనరల్మేనేజర్. సైంటిస్టు ఆర్. వర ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన అంగళ్లు సీయోను ప్రార్ధన మందిరంలో జరిగిన ఆరాధన వర్త మాన కార్యక్రమంలో విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వాక్యోపదేశం చేస్తూ విశ్వాసం ద్వారా అద్భుత కార్యాలు చేయవచ్చన్నారు. మొక్క నాటితే ఏ విధంగా ఒక్కసారిగా చెట్టుగా పెరగదో విశ్వాసం కూడా అప్పటికప్పుడు వచ్చేది కాదన్నారు. దేవున్ని విశ్వసించడంతో పాటు అనుసరించడం ద్వారా క్రమేణా అభివృద్ధిచెందుతుందన్నారు. దీనికి తోడు భయభక్తులు ఉండాలన్నారు. దేవుని వ్యాకాను సారాన్ని బట్టి నడచుకోవడం ద్వారా నిరీక్షణ కల్గి ఉంటారన్నారు. విశ్వాసం లేకుండా దేవునికి ఇష్టుడై ఉండుట అసాధ్యమని వాక్యం బోధిస్తోందన్నారు. ముఖ్యంగా విదేయత, విశ్వాసం క్రీస్తును కల్గి ఉండడానికి రెండు కళ్లు లాంటివన్నారు. మరో అతిథి అశోకకుమార్ కూడా ఈ సందర్భంగా వాక్యోపదేశం గావించారు.

# పార్టీలకు, కులమతాలకు అతీతంగా విరాళాల వితరణ



రాయదుర్గం మనం న్యూస్, అన్న అంటే ఆప్యాయతతో ఆదుకునే అన్న గా సహాయం కోరేవారికి ధాన గుణవంతుడు నేను ఉన్నానంటాడు బండి. పలు సేవా కార్యక్రమాలకు మారుపేరుగా, విరాళం విధాతగా, రాయదుర్గం నియోజకవర్గంలో ప్రజల అభిమానం చూరగొంటున్న రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుడు నాయకులు బండి క్రిష్టప్ప,అన్ని వర్గాల నుంచి అభినందనలు అందుకుంటున్నారు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా పేరు తెచ్చుకుంటు తోచినంత విరాళం అందిస్తూ ఆయా సామాజిక వర్గాల వారి నుండి దీవెనలు అందుకుంటూ దాతగా ఖ్యాతి గడుస్తున్నారు . వాల్మీకులకే కాదు అన్ని వర్గాల పేదలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ అన్ని సామాజిక వర్గాల్లో మనవాడు బండి అంటూ ముద్ర వేసుకున్న స్నేహశీలి అందరికి అందుబాటులో ఉంటూ చేయూతనందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్న ఆదరణ పొందుతున్నారు. రాయదుర్గం నియోజకవర్గం లోని పలు గ్రామాలకు చెందిన వారే కాకుండా జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన ఆయా సామాజిక వర్గాల వారికి దేవాలయాల్లో దేవతల కళ్యాణం లాంటి అనేక సేవా కార్యక్రమాలకు, నూతన దేవాలయాల నిర్మాణంకు, శిథిలావస్థలోని దేవాలయాల పునరుద్ధరణకు ఆశించి వచ్చిన వారికి తోచినంత విరాళం అందించి చిరున వ్వుతో పంపుతారన్న ఆశీర్వాదం అందుకుంటున్నారు.పూర్తి వివరాల్లోకి వెళ్తే రాయదుర్గం మండలం వడ్రవన్నూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న దుర్గమ్మ దేవి అమ్మవారి ఆలయ నిర్మాణం కు ఎర్రి స్వామి, గోపాల్ తదితరులు ఆ దేవాలయ కమిటీ సభ్యులు, పలువురు పెద్దలు ఆదివారం విరాళం కోసం వాల్మీకి అధ్యక్షుడు వద్దకు రావడంతో ఇదిగో నా వంతు సహాయమంటూ గ్రామంలో ఎస్సీ కాలనీలోని అమ్మవారి దేవాలయం వద్దకు వెళ్లి రూ.5100లు విరాళం అందించారు. ఆశించి తన వద్దకు వచ్చిన వారిని నిరాశ పరచ కుండ సహకారం అందించడం లాంటి ఎన్నో మంచి శుభ కార్యాలకు అండగా నిలు వడం తనకు తానే సాటని నిరూపించు కుంటున్నారని పలువురు పేర్కొంటున్నారు. సంపా దించిన వారు ఖర్చు పెట్టాలన దాన గుణం అది కొందరికే సాధ్యం. అందులో రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండి కిష్టప్ప కీ సాధ్యం.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగి బోయ రామాంజనేయులు, తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సేవా సమితి యూత్ హరీష్, మిత్రులు గురుమల్ శీన, భీమరాజు, త్యాగరాజులు, ఎంపీటీసీ అరుణ్, సర్పంచ్ అశోక్, భీమన్న, కరియన్న, మహంతేష్, అమరేశ్, శివ భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## తారకరత్నకు టీడీపీ ఆధ్వర్యంలో ఘన నివాళులు



చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి 19, మనం న్యూస్: బెంగుళూరులోని నారాయణ హృదయాలయ ఆసుపత్రి నందు గత 23 రోజులుగా చికిత్స పొందుతూ సినీ హీరో నందమూరి తారకరత్న శనివారం మృతి చెందిన విషయం విధితమే. ఆదివారం స్థానిక చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి తారకరత్న అమర్ హాయ్ అంటూ నినాదాలు చేశారు. రెండు నిమిషాలు నందమూరి తారకరత్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. గత నెల జనవరి 24వ తేదీన రామగిరి మండలం వెంకటాపురం గ్రామానికి స్వర్గీయ పరిటాల రవీంద్ర వర్ధంతి వేడుకలలో పాల్గొన్న తారకరత్న రోడ్డు మార్గాన బెంగళూరుకు వెళుతూ చెన్నేకొత్తపల్లి మండల కేంద్రం ఒక కార్యక్రమంలో పాల్గొని పరిటాల అభిమానుల తో గడిపిన క్షణాలను గుర్తు చేసుకున్నారు. నందమూరి తారకరత్న అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## నందమూరి తారకరత్న అకాలమరణం దురదృష్టకరం

- రాష్ట్ర బిసి సాధికారత వక్కలిగా కన్వీనర్ పాండురంగప్ప



మడకశిర,ఫిబ్రవరి 19, మనం న్యూస్: సినీ నటుడు నందమూరి తరకరత్న అకాలమరణం దురదృష్టకరమని టిడిపి రాష్ట్ర బిసి సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రకు శ్రీకారం చుట్టి లోకేష్బాబును ఆశీర్వదించి న విషయం తెల్సిందేనన్నారు.అయినను తారకరత్న మందరిని వదలి స్వర్గం చేరుకోవడం యావత్ రాష్ట్ర ప్రజానీకం తేరుకోలేని దుఃఖాను మిగిల్చిపోవడం అతిదారుణమన్నారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థించి కోరుకున్నారు.కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు అన్నివిధాలుగా అండగాఉండాలని ప్రార్థిస్తూ కుటుంబసభ్యుల తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.రవిభూషణ్ నాయకులు బిఎల్ఆర్ బ్రిక్స్ వీరక్యాతరాయ,టిడి పల్లి మంజునాథ్ గౌడ,మాజీ డీలర్ జయరామప్ప,సింగల్ విండో మాజీ డైరెక్టర్ రామన్న,మాజీ సర్పంచ్ సన్నమారేగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ.. శంభో శంకర



లేపాక్షి మనం న్యూస్ ఫిబ్రవరి 19: శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి మండల కేంద్రంలో మహాశివరాత్రి నేపథ్యంలో ఆదివారం నాడు వీరభద్రస్వామి బ్రహ్మరథోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. అందులో భాగంగా ఉదయం నుంచి శివపార్వతుల విగ్రహాలను అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మునుపెన్నడూ లేని విధంగా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శివపార్వతుల ఉత్సవవిగ్రహాలను ను దేవాలయం నుండి అర్చకులు మంగళ వాయిద్యాలతో బస్టాండు ఆవరణం లోని రథము వరకు ఊరేగింపు గా తీసుకువచ్చి రథములో కూర్చోబెట్టారు.రథోత్సవం లో పాల్గొన్న భక్తులు మరియు యువకులు హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణ చేస్తూ రథాన్ని లేపాక్షి క్రింది బస్టాండ్ నుండి పై బస్టాండులో గల భజన మందిరం వరకు లాగారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆదినారాయణ, వైస్సార్సీపీ మండల కన్వీనర్ నారాయణ స్వామి, జడ్పిటిసి బాణాల శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ అంజినరెడ్డి ,డీలర్ నరస,తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపిపి ఎం.ఆనంద్ కుమార్ ,నాగలింగారెడ్డి, మారుతీ ప్రసాద్,బి.గంగిరెడ్డి, నరసింహారెడ్డి, సి.టి.ఆంజనేయులు,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నరసింహ మూర్తి,శివాజీ యూత్ రాజు,సిద్దార్థ,పవన్, చంద్రశేఖర్ ,నవీన్,శ్రీనివాస్, శ్రావన్ ,సూరి,నవీన్ కుమార్ ,సాయి, ఎక్స్ ఎంపీటీసీ లు, నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా హిందూపురం రూరల్ సీఐ వేణుగోపాల్,లేపాక్షి ఎస్ ఐ మునీర్ అహ్మద్ ఆధ్వర్యంలో తమ సిబ్బంది చే గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూసుకోవడం విశేషం.

## స్వచ్ఛందంగా భక్తులకు అన్నదానం



లేపాక్షి మనం న్యూస్ ఫిబ్రవరి 19: ప్రపంచ ప్రసిద్ధి గాంచిన లేపాక్షిలో మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం జరిగిన బ్రహ్మరథోత్సవంకు ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుండి భారీగా భక్తులు విచ్చేసారు. శోభాయమానంగా జరిగిన రథోత్సవంకు విచ్చేసిన భక్తులకు దాతలు స్వచ్ఛందంగా భారీగా అన్నదానం చేసారు. అదే విధంగా నూతనంగా ఏర్పాటు చేసిన దేవాలయ అన్నదాన సత్రం నందు వేల మంది భక్తులకు అన్నదాన సత్రం కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. లేపాక్షి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం చేసారు.కాలువపల్లికి చెందిన ప్రసాద్ 4 వేలు వాటర్ ప్యాకెట్లును పంపిణి చేసారు.అలాగే లేపాక్షి బ్రహ్మ రథోత్సవంలో పాల్గొన్న వందలమంది భక్తులకు తిరుమల, తిరుపతి శ్రీ సేవా విభాగం తరుపున హిందూపురం శ్రీ వారి గరుడ సేవా సమితి అధ్యక్షులు డి.వెంకటేశ్,అంగడి లోకేష్,తులసీరామ్, సభ్యుల ఆధ్వర్యం లో వడపప్పు, చల్లటి మజ్జిగ అందించడం జరిగింది. లేపాక్షి హరీష్ గుప్త భక్తులకు వాటర్ ప్యాకెట్లను అందించారు. అదేవిధంగా నందివినాయక సేవాసమితి, ఎస్సీ కాలనీలో సెంట్రింగ్ రమేష్, స్థానిక ఎంపిటిసి సభ్యుడు జైకిషన్, డాక్టర్ గోపీచంద్ కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.లారీ శ్రీరామప్ప,ఎల్ ఐ సి చంద్రశేఖర్రెడ్డి మిత్ర బృందం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వేలమంది భక్తాదులకు పానకం పంపిణి చేశారు.

## ఊరేగింపుతో భక్తులకు దర్శనమిచ్చిన శివ పార్వతులు



బొమ్మనహాల్ మనం న్యూస్, మండల కేంద్రం లో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శివ రాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివరాత్రి వేడుకల లో భాగంగా ఆదివారం శివ పార్వతులను గ్రామంలో ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నేపథ్యం లో భక్తులకు శివపార్వతులు దర్శనమివ్వగా పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. వేడుకలను పురస్కరించుకొని నిన్నటి రోజున అనగా శనివారం రాత్రి శివపార్వతుల కు కళ్యాణం జరిగినట్టు గ్రామస్తులు తెలిపారు. అక్కడికి వచ్చిన భక్తులకు ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకూ భోజన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కశ్యప మహర్షి విగ్రహం పునః ప్రతిష్ట చేసిన ఎమ్మెల్యే

పెనుకొండ మనం న్యూస్ ఫిబ్రవరి 19 స్థానిక నగర పంచాయతీ పరిధిలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆదివారం పెనుకొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ వన మూలికలు మరియు ఆయుర్వేద పితామహుడు శ్రీ కశ్యప మహర్షి విగ్రహాన్ని పునః ప్రతిష్టించారు. ఈ విగ్రహాన్ని 2010 సంవత్సరం నందు ప్రతిష్టించగా రోడ్డు విస్తరణలో భాగంగా ఎవరికి ఇబ్బందులు కలుగకుండా డివైడర్ మీద తిరిగి 2023 ఫిబ్రవరి 19వ తేదీ ఆదివారం మరల పున ప్రతిష్టించామని , కశ్యప మహర్షి ఆయుర్వేద వైద్యానికి మూలపురుషుడని, ఆయుర్వేద వైద్యంలో ఎన్నో గ్రంధాలు రచించి ప్రపంచానికే వైద్యరంగంలో దిక్సూచిగా మారిన కశ్యప మహర్షిని కొలుచుకోవడం భారతీయ సంస్కృతిగా మన యొక్క బాధ్యత అని తెలిపారు. ప్రాచీన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను నేటి భావి భారత పౌరులకు తెలియజేయడం వాటి విలువల గురించి తెలుసుకునే దానికి ఇటువంటి విగ్రహావిష్కరణ కార్యక్రమాలు చేయడం వలన వారు దేశానికి చేసిన సేవలు ఆయుర్వేద వైద్యానికి చేసిన కృషి తెలుసుకుంటారని, ఆధునిక ప్రపంచంలో ఎన్నో అంతుచిక్కని వ్యాధుల వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఆయుర్వేద వైద్యము చాలా ముఖ్యమైనదని కశ్యప మహర్షి కోఆర్డినేటర్స్ సుధాకర్ గుప్త, యాడికి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, కౌన్సిలర్లు బాబు, తిమ్మారెడ్డి, యాసిన్, ఫరీద్, నరసింహులు, శంకర్ రెడ్డి, నాయుదు. కొండల రాయుడు ,చంద్ర నాయక్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శివాలయంను దర్శించుకున్న ఎంపి ,ఆలూరు



గార్లదిన్నె ఫిబ్రవరి 19 మనం న్యూస్' మండలం పరిధిలోని పెనకచెర్ల గ్రామంలోని శివాలయం లో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు డా.తలారి రంగయ్య , రాష్ట్ర విద్య సలహాదారు ఆలూరి సాంబశివరెడ్డి శివాలయంను దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఘనంగా పూజలు నిర్వహించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ నారాయణ రెడ్డి , మండల కన్వనర్ నరేంద్ర రెడ్డి, సర్పంచ్ బచ్చలన్న ,మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోన్షిరో కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ నిర్వహణ




గోరంట్ల ఫిబ్రవరి 19 మనం న్యూస్ గత కొన్ని రోజులుగా షిహాన్ శ్రీనాథ్ మాస్టర్ పర్యవేక్షణలో మాస్టర్ రాజేష్ కుమార్ చే శిక్షణ పొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ భక్త వత్సలం సర్టిఫికెట్ తో పాటు గా బెల్ట్ ప్రధానం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, ప్రత్యేక ఆహ్వానితులుగా సెన్సాయి ఆరీఫా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో బాలవర్ధన్, హేమంత్, మహిధర్ నాయక్ ,సాత్విక్ లు బ్రౌన్ 2 కి అర్హత సాధించగా, మనోజ్ఞ, సిద్దార్థ్,ధీరజ్ లు గ్రీన్ బెల్ట్, ఆరంజ్ కేటగిరీ లో సాత్విక్,రిషాన్,ప్రార్థన,వరుణ్ తేజ్ ఎల్లో కేటగిరి లో శరణ్య, మనస్వి,జితేందర్,సాయకార్తీక్, సూర్య తేజ్,హరిమనోజ్ఞ అర్హత పొందిన ఈ కార్యక్రమంలో క్రీడారత్న అవార్డు పొందిన శ్రీనాథ్ మాస్టర్ కి విద్యార్థులు మరియు తల్లిదండ్రులు సన్మానించి మరియు నెషనల్స్ సెలెక్ట్ అయిన విష్ణు ప్రియ ని ప్రత్యేకంగా అభినందించారు.

# మహాశివరాత్రి సందర్భంగా రుద్రాక్షల పంపిణీ

## కాంగ్రెస్ నాయకుడు నారా భరత్ రెడ్డి

బళ్లారి మనం ప్రతినిధి. బళ్లారి నగర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆకాంక్షి,, టచ్ ఫర్ లైఫ్ ఫౌండేషన్, వ్యవస్థాపకులు, నారా భరత్ రెడ్డి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలోని ఐదు శైవ దేవస్థానంలో భక్తాదులకు దాదాపు 50 వేల రుద్రాక్షలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కెపిసిసి మాజీ ఉపాధ్యక్షుడు, నారా సూర్యనారాయణ రెడ్డి కుమారుడునారా భరత్ రెడ్డి,అఖండ మెజారిటీతోజిల్లా పంచాయతీ ఎన్నికల్లోవిజయం సాధించి, కొర్లగుంది జెడ్పీ నియోజకవర్గం అభివృద్ధికి శక్తికి మించి కృషి చేశారు. 2023 విధానసభ ఎన్నికల్లో బళ్ళారి నగరం నుండి పోటీ చేసే ఉద్దేశ్యం బళ్ళారి నగరాన్ని సుందరీకరణ చేయడంతో పాటు, అవినీతి నిర్మూలన ధ్యేయంగా ఉంచుకొని, యువనేత ఇప్పటికేశరవేగంలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు.నారా సూర్యనారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి అనేక సంవత్సరాల నుండి విశేష సేవలు అందించిన నేపథ్యంలో, నారా భరత్ రెడ్డి కి కాంగ్రెస్ టికెట్ కేటాయిస్తుందన్న విశ్వాసం, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో వ్యక్తం అవుతోంది. అందువల్ల నారా భరత్ రెడ్డి నగరంలోని అన్ని వార్డుల్లో సంచరిస్తూ ఓటర్లను తన మృదు సంభాషణ, లతో ప్రజలందరినీ పరామర్శిస్తూ ఆకట్టుకుంటున్నారు. అదేవిధంగా శనివారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, బసవేశ్వర నగర్ లోని సంగమేశ్వర దేవస్థానంతో పాటు మరో నాలుగు శైవ దేవస్థానంలో, శనివారం రాత్రి కేదార్నాథ్ నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి తెప్పించిన రుద్రాక్షలనుపంపిణీ చేశారు. మహాశివరాత్రి రోజున కేదార్ నాథ్ నుండి తెచ్చిన రుద్రాక్షలు తమ చేతుల్లోకి అందడంతో భక్తాదులు సంతోషంతో యువనేత నారా భరత్ రెడ్డి చేతుల మీదుగా కళ్ళకుఅద్దుకుని అందుకున్నారు.




## క్షీరా రామంలో ఘనంగా గ్రామోత్సవం



పాలకొల్లు, ఫిబ్రవరి 19, మనం ప్రతినిధి: మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా ఈ రోజు ఆదివారం జరిగిన రావణాబ్రహ్మ వాహనం పై శ్రీ స్వామి వారు గ్రామోత్సవం పాలకొల్లు పురవిధులుగుండా అత్యంత వైభవంగా అఘోరా నృత్యాలు, బ్యాండు మేళం బాణాసంచా కాల్పులు తోను నిర్వహించడం జరిగినది. ఈ గ్రామోత్సవంలో ఆలయ ఛైర్మన్ కోరాడు శ్రీనివాసరావు,ఈఓ వై.సూర్యనారాయణ,ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు. ముందుగా రావణా బ్రహ్మ వావనము నకు కుంభం పోసి ఆలయ ఛైర్మన్ ప్రారంభించడొ జరిగినది. ఈ కుంభం నకు 100 కేజీలు బియ్యం ఇచ్చిన దాత గాదె జనార్ధన గుప్తా జిన్నూరు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ విన్నకోట వెంకటేశ్వరరావు మృతి



పాలకొల్లు, ఫిబ్రవరి 19, మనం ప్రతినిధి: పాలకొల్లుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ విన్నకోట వెంకటేశ్వరరావు, 89 శనివారం రాత్రి మృతి చెందారు. గత 2 సంవత్సరాలుగా ఆయన అస్వస్థ తగా ఉన్నారు. ఈనాడు పత్రికలో 30 సంవత్సరాలకు పైగా జర్నలి స్టుగా పనిచేశారు. టిడిపి హ యాంలో రాష్ట్ర ప్రభుత్వ శ్రమశక్తి అవార్డు కూడా అందుకున్నారు. కార్మిక ఉద్యమాల్లో కూడా పాత్ర పోషించారు జిల్లా ఐఎన్టీయూసీలో కీలక పాత్ర పోషించారు. ఆయన భార్య, ఒక కుమారుడు 10 సంవత్సరాల క్రితం మృతి చెందగా మరో కుమారుడు వెంకట రమణ కూడా ఈనాడు లో 30 సంవత్సరాలు జర్నలిస్ట్ గా పనిచేసారు.ఆయన మృతి పట్ల పలు పార్టీల నేతలు, పాలకొల్లు ప్రెస్ క్లబ్ సంతాపం తెలిపింది.

## లింగోద్భవ వేళ వైభవంగా శివ పార్వతుల కళ్యాణాలు



జగ్గయ్యపేట, ఫిబ్ర వరి 19 మనం న్యూ స్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకొని లింగో ద్భవ వేళ శివపార్వతు ల కళ్యాణాలను వైభ వంగా నిర్వహించారు. పట్టణంలోని చంద్ర మౌళీశ్వర స్వామి ఆలయం కాశీ విశ్వేశ్వర ఆలయం, నాగలింగేశ్వర స్వామి ఆలయం మఠం శివాలయం తదితర ఆలయాల్లోనూ మండలంలోని ప్రఖ్యా త పుణ్యక్షేత్రం కోటిలింగ హరి హర క్షేత్రం ముక్త్యాల ముక్తేశ్వర క్షేత్రం తిరు మలగిరి కొండపై ఉన్న ఉమామహేశ్వర క్షేత్రాలలో శివపార్వతుల కళ్యాణా లను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలలో స్వామికి పం చామృత అభిషేకాలు అన్నాభిషేకాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి కళ్యాణాలను వీక్షించారు.

## సామినేని ఉదయభాను చేతుల మీదుగా

## మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ



జగ్గయ్యపేట ఫిబ్రవరి 19 మనం న్యూస్ : మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర సోదరుడు అభిషేక్ వివాహం రితిష తో జరిగిన శుభ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర కుటుంబ సభ్యులు మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలను ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను చేతుల మీదగా అందించారు. ఆదివారం చైర్మన్ రాఘవేంద్ర నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జగ్గయ్యపేట శాసనసభ్యులు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పాల్గొని మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు సామినేని శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాఘవేంద్ర కుటుంబ సభ్యులు రంగాపురం నరసింహారావు రంగాపురం శ్రీనివాసరావు తదితరులు పట్టణ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ తదితర నేతలు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాల బాలాజీ స్వామి ఆదాయం 1.33 లక్షలు

మామిడికుదురు, ఫిబ్రవరి 19 మనం న్యూస్ : అప్పనపల్లి, శ్రీ బాల బాలాజీ స్వామి వారి దేవస్థానం నందు ఆదివారం లడ్డు ప్రసాదం విక్రయం, దర్శనము టిక్కెట్లు విక్రయం ద్వారా రూ.74,440/-లు మరియు నిత్య అన్నదాన ట్రస్ట్ నకు రూ.59,540/-లు. వెరశి మొత్తం రూ.1,33, 980/-లు ఆదాయం వచ్చింది. శ్రీ స్వామి వారిని 1,892మంది దర్శించుకుని 1,365మంది అన్నప్రసాదం స్వీకరించారని దేవస్థానం కార్యనిర్వహణాధికారి మరియు, ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మ కర్తల మండలి సభ్యులు భక్తులకు కావలసిన ఏర్పాట్లు పర్యవేక్షించారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.కే.టీ.ఎన్ .వర ప్రసాద్ తెలియచేసారు.

## 50 మంది మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్ పంపిణి




తాళ్ళపూడి, 19 ఫిబ్రవరి (మనం న్యూస్): ప్రతి వ్యక్తి తన వద్ద ఉన్న శక్తిని, నాలెడ్జిని, ఆర్థిక పరమైన వసతి ని అవసరం ఉన్న వారికి, సహాయం చేయటం ద్వారా మంచి సమా జాన్ని తయారు చేయాల ని, పలువురు తమ ప్రసంగాలు లో పేర్కొన్నారు. మనస్వి, శ్రీ షిర్డీ సాయి సేవాదళ్ విద్యా కమిటీ సంయుక్తముగా చేపట్టిన కార్యక్రమంలో 50 మంది మెరిట్ కలిగిన పేద విద్యార్థిని విద్యార్థులకు లక్ష అరవై వేల రూపాయల నగదు ప్రోత్సాహకాలను అందించారు. ఈ సందర్భం లో పలువురు మాట్లాడుతూ మంచి లక్ష్యాలను పెట్టుకొని ప్రతి విద్యార్థి కష్ట పడాలని సూచించారు. మనస్వి ఫౌండేషన్ మెంబెర్ మల్లుల వాసుదేవ్ మాట్లాడుతూ మనం ఒకరి ద్వారా సహాయం పొంది ఉన్నత స్థాయి చేరిన ప్రతి ఒక్కరు, మరొకరికి సహాయం చేయటాన్ని అలవర్చుకోవాలి అని కోరారు. అతిథి నాగిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతం లో కంటే చదువుకునే మంచి అవకాశాలు ప్రస్తుత మన సమాజం లో ఉన్నాయని, అవకాశాలను వినియోగించు కోవాలన్నారు. వేగేస్వరపురం గ్రామానికి చెందిన మనస్వి ఫౌండేషన్ సభ్యులు సీర్ల సత్యనారాయణ వ్యాఖ్యాత గా నిర్వహించిన కార్యక్రమం లో స్కాలర్షిప్ నగదు ను విద్యార్థులకు పంపిణీ చేశారు.

# ప్రతి కుటుంబానికి సన్నిహితంగా గృహసారథులు

**గతానికి, ఇప్పటికి ఉన్న తేడాను ప్రజలకు తెలియజేయండి**

**కొండపల్లి మున్సిపాలిటీలో మా నమ్మకం నువ్వే జగనన్నా**

**మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్**




ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి19 (మనం న్యూస్) : కొండపల్లి మున్సిపాలిటీలో నూతనంగా నియమితులైన గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రతి కుటుంబానికి సన్నిహితంగా ఉంటూ గత ప్రభుత్వానికి, ఇప్పటి మన జగనన్న ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలకు తెలియజేయాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గృహసారథులకు విటీపీఎస్ ఏ కాలనీ ఇండోర్ స్టేడియం సమీపంలో నిర్వహించిన సభలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు మా నమ్మకం నువ్వే జగనన్న అనే నినాదంతో ఆదివారం శిక్షణనిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరు కాగా, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పడమట సురేష్ బాబు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ గృహసారథులు వారికి అందజేసిన సామాగ్రిలోని బ్యాడ్జీలు ధరించి, వారి వాలంటీర్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రతినిధులుగా పరిచయం చేసుకోవాలన్నారు. మర్యాపూర్వకంగా ఆ కుటుంబ సభ్యులను పలుకరించి, జగనన్న సందేశాన్ని మీకు తెలియజేసేందుకు వచ్చామని వివరించాలన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ అని ముద్రించిన కరపత్రాలలో గత ప్రభుత్వంలో చంద్రబాబు ఏమి చేశాడో, ఇప్పటి మన జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు ఏమి చేస్తున్నామో వుంటుందన్నారు. మన జగనన్న ప్రభుత్వంలో కుల, మత, వర్గ, వర్ణ, రాజకీయాలకు అతీతంగా మనల్ని విమర్శించి, మనల్ని ద్వేషించే వారికి కూడా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఇదే విషయాన్ని ప్రతి కుటుంబానికి తెలియజేయాలన్నారు. చంద్రబాబు గత ప్రభుత్వంలో కులాల వారీగా ప్రజలను ఏ విధంగా మభ్యపెట్టాడో, మన ప్రభుత్వంలో మన జగనన్న అందరికీ ఏ విధంగా మంచి చేస్తున్నాడో వివరించాలన్నారు. మన జగనన్నపై విషం చిమ్ముతున్న ఎల్లో మీడియా దుష్ట చతుష్టయ ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. గతం కంటే ఇప్పుడు మన జగనన్న ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థికంగా ఎంతో పటిష్టంగా ఉందన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయంలో ఆర్థికంగా 22 వ స్థానంలో ఉన్న ఏపీ ఇప్పుడు మన జగనన్న ప్రభుత్వంలో 18 వ స్థానానికి ఎగబాకి మరింత పటిష్టంగా వుందన్నారు. ఏపీ అప్పుల పాలైనట్లు ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారానికి బ్రేక్ వేయలన్నారు. నాడు-నేడుతో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి తెలియజేయాలన్నారు. ఆసుపత్రులు, పాఠశాల భవనాలు, సచివాలయ భవనాలు, ఆర్.బి.కెలు, విలేజ్ హెల్త్ క్లినిక్స్ గురించి ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సేవల గురించి ప్రజలకు వివరించాలన్నారు. మహిళలు, రైతులు, విద్యార్థులు, వృద్ధులు, యువతతో పాటు అన్ని వర్గాల అభ్యున్నతికి జగనన్న చేస్తున్న కృషిని వివరించి, ప్రజా మద్దతు పుస్తకంలోని 5 ప్రశ్నలను అడిగి వారి అభిప్రాయాలను, వివరాలను పొందుపరచాల న్నారు. ఈ పుస్తకంలోని బ్లూ కలర్ స్లిప్ వారికి ఇచ్చి, 82960 82960 కు మిస్డ్ కాల్ ఇవ్వాలన్నారు. ప్రతిఒక్కరూ జగనన్న కోసం బాధ్యతతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వైకాపా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పెదలంకలోఅంగరంగ వైభవంగా రథయాత్ర



కలిదిండి, ఫిబ్రవరి 19, మనం న్యూస్: అంగరంగ వైభవంగా రథయాత్ర జరిగింది. భక్తుల శివనామ స్మరణ తో పెదలంక పురవీధులు పులకించాయి. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం పెదలంక గ్రామంలో ఉప్పుటేరు తీరాన కొలువై ఉన్న శ్రీ పార్వతీ నాగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను రథంలో ఉంచి అలంకరించారు. పురవీధులలో రథయాత్ర కనుల పండువగా జరిగింది. పెద్ద సంఖ్యలో యువత, మహిళలు పాల్గొని రథానికి ఏర్పాటుచేసిన తాడులును లాగుతూ ఓం నమశివాయ ఓం నమశివాయ నామ స్మరణ తో రథయాత్రను పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ అర్చకులు నాగేంద్రనాథ్ వేదమంత్రాలు మధ్యన రథయాత్ర అత్యంత వైభవంగా సాగింది. మహిళలు కొబ్బరికాయలు కొట్టి, హారతులు ఇచ్చారు. రథయాత్రతో పెదలంకలో పండుగ వాతావరణం సంతరించుకుంది. కలిదిండి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఐనాల బ్రహ్మాజీ రావు, దంపతులు ఆర్థిక సాయంతో రథయాత్ర జరిగింది.ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు పలు ఏర్పాటు చేశారు. అడవి రామదాసు దంపతులు పీఠల మీద కూర్చుని స్వామి వారి కళ్యాణ తంతును నిర్వహించారు.ఆలయ చైర్మన్ ఐనాల సత్యనారాయణ, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఈ రథయాత్రలో పాల్గొన్నారు.

## శ్రీ బాల కోటేశ్వర లింగాల స్వామివారిని దర్శించుకున్న వసంత వెంకట కృష్ణప్రసాద్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి19 (మనం న్యూస్) : ఇబ్రహీంపట్నం మండలం, తుమ్మలపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత పంచభూతాత్మిక శ్రీ బాల కోటేశ్వర లింగాల స్వామివారిని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు శాసనసభ్యులు కృష్ణప్రసాదు ని ఘనంగా స్వాగతించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ ఆలయంలో ఈ నెల 18 నుంచి 20 వ తేదీ వరకు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిన్న రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించగా, నేడు అన్నసంతర్పణ జరిగింది. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు తుమ్మలపాలెంలో ఆలయానికి విచ్చేసిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ విశిష్టతను గురించి పండితులు వెల్లడించారు. భక్తులకు మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## సామూహిక ఎలుకల నివారణకు 863 కిలోల మందు పంపిణి కి చర్యలు

ముమ్మిడివరం ఫిబ్రవరి 19 (మనం న్యూస్) : వరి సాగు లో ఎలుకలతో పంట నష్టం జరగకుండా నేటి నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని 22 మండలాల్లో సామూహిక ఎలుకలు నిర్మూలన చేపడతామని జిల్లా వ్యవసాయాధికారి కే నాగేశ్వరరావు తెలిపారు దీనికిగాను జిల్లాకు 863 కిలోల బ్రమోడయోలిన్ మందు వచ్చిందని 86 057 హెక్టార్లలో ఎలుకల కట్టడానికి వినియోగిస్తామని రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తామని వినియోగించుకోవాలన్నారు 96 శాతం నూకలు,2 శాతం నూనె,2 శాతం బ్రమోడయోలిన్ మందు కలిపి విషపుఎర తయారుచేసి రైతులు సామూహికంగా పొ లంగట్లపై పెట్టాలని సూచించారు పిలక దశలో 40 నుంచి 60శాతం, కోత దశలో 5 నుండి 10 శాతం ఎలుకల వల్ల పంట నష్టం వాటిల్లుతుందని రైతులు చర్యలు తీసుకోవాలన్నారు ముమ్మిడివరం లో 15 కేంద్రాల్లో పంపిణి నేడు ము మ్మిడివరం మండలంలోని 15 రైతు భరోసా కేంద్రాల పరిధిలో సామూహిక ఎలుకల నిర్మూలన మందును పంపిణీ చేయడం జరుగుతుందని, రైతు సోదరులందరూ సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో విషపు ఎర తయారు చేయడం గురించి తెలియజేయడం జరుగుతుందని రైతులందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని ముమ్మిడివరం మండల వ్యవసాయ అధికారి ఎస్ ప్రశాంత్ కుమార్ తెలియజేశారు

## జగ్గయ్యపేటలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తారకరత్న మృతికి ఘననివాళి

**విజయవాడ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురాం**



జగ్గయ్యపేట, జనవరి 19 మనం న్యూస్ : ప్రముఖ సినీ నటుడు తెలుగుదేశం పార్టీ యువ యువనేత నందమూరి తారకరత్న మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి విజయవాడ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం తో సహ దేశం నేతలు ఘన నివాళులర్పించారు. గత నెల 27న లోకేష్ పాదయాత్ర ప్రారంభం సందర్భంగా గుండెపోటుకు గురై గత 23 రోజులుగా బెంగళూరులో చికిత్స పొందుతూ మృతి చెందిన నందమూరి తారకరత్న మృతికి జగ్గయ్య పేటలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తారకరత్న చిత్రపటానికి విజయవాడ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురాం మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ సుబ్బారావు యువ నేత శ్రీరామ్ సాయి ప్రసాద్ తదితర నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ నందమూరి తారకరత్న మృతి పార్టీకి తీరని లోటని అన్నారు తారకరత్న పార్టీకి విధేయత కలిగిన వీర సైనికుడని కీర్తించారు.ఎప్పుడు ఎన్నికలు వచ్చినా పార్టీ కోసం అవి శ్రాంతంగా కృషి చేసే వారిని అన్నారు.గత 20 సంవత్సరాలుగా పార్టీ విజయాల కోసం ఆయన చేసిన కృషిని నెట్టెం రఘురాం గుర్తు చేసుకున్నారు. అలాంటి యువనేత మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన స్ఫూర్తితో ప్రతి కార్యకర్త పార్టీ విజయమే లక్ష్యంగా కృషి చేసి ఆయన ఆశయాలను కొనసాగించటమే దివంగత యువనేత తారకరత్నకు నిజమైన నివాళి అని నెట్టెం రఘురాం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మై నేని రాధాకృష్ణ మాజీ యార్డ్ చైర్మన్ గింజుపల్లి రమేష్ బీసీ మహిళ అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి రైతు కమిటీ అధ్యక్షులు కానూరు కిషోర్ కౌన్సిల్ సభ్యులు సామినేని మనోహర్ కంచెటి గీతారాణి గొట్టే నాగరాజుఇ గ్రి నరసింహారావు నేతలు గట్టేటి దుర్గాప్రసాద్ బాలాజీ సింగ్ గుత్తా సురేష్ ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు షేక్ అన్వర్ రాట కొండ విజయీశ్వరరావు తదితర నేతలు పాల్గొన్నారు.

# బాలయోగిస్వరులను దర్శించుకున్న కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే





ముమ్మిడివరం ఫిబ్రవరి 19 మనం న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో వేచి ఉన్న భగవాన్ శ్రీ శ్రీ శ్రీ బాలయోగేశ్వరులు వారి తపో ఆశ్రమము నందు మహాశివరాత్రి పూజ మహోత్సవముకు శ్రీ శ్రీ శ్రీ పెద్ద బాలయోగేశ్వరుల వారి అరుదైన పాప హర (విగ్రహం ) దర్శనం తీసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, అమలాపురం పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ, స్థానిక ాశాసనసభ్యులు శ్రీ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ , హితకారిణి సమాజ్ చెర్మన్ కాశి బాల ముని కుమారి. కార్యక్రమం లో ముమ్మిడివరం నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్, వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు నడింపల్లి సూర్యనారాయణ రాజు (సూరిబాబు ), కాట్రేనికోన సర్పంచ్ ల సమైక్య అధ్యక్షుడు గంటి వెంకట సుధాకర్, వైస్సార్సీపీ ముఖ్య నాయకులు మరియు భక్తులు అధిక సంఖ్య లో పాల్గొనడం జరిగింది.

## తారకరత్న మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు : తెదేపా



రెడ్డిగూడెం, ఫిబ్రవరి 19, (మనం న్యూస్): నందమూరి తారకరత్న మరణ వార్తతో తెలుగు రాష్ట్రాలలో విషాదం అలుముకున్నాయని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వర రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంలో తారకరత్న చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . నందమూరి తారకరత్న మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని నాగేశ్వర రెడ్డి అన్నారు. ,నందమూరి తారకరత్న కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఇలాంటి విపత్కర పరిస్థితిని మానసిక ధైర్యంతో ఎదుర్కొనాలని మండల టిడిపి నాయకులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.తారకరత్న ఆత్మ కు శాంతి కలగాలని భగవంతుని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 27 జగ్గయ్యపేటలో రాష్ట్ర స్థాయి మహిళళీ కబడ్డీ పోటీలు

## ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 19 మనం న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో మహిళ క్రీడా పోటీలను ప్రోత్సహించడానికి రాష్ట్రస్థాయి మహిళ కబడ్డీ పోటీలు జగ్గయ్యపేటలో నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఎస్ జి ఎస్ కళాశాల క్రీడా ప్రాంగణాన్ని మరియు క్రీడాకారులకు బోర్డింగ్ మరియు లాడ్జింగ్ వంటి సౌకర్యాలసామినేని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ తమ సోదరుడు కీర్తిశేషులు సామినేని వెంకట మల్లికార్జున ప్రసాద్( ఎస్ వి ఎం ప్రసాద్ ) మెమోరియల్ టోర్నమెంట్ పేర రాష్ట్రస్థాయి మహిళ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి 13 జిల్లాల నుంచి మహిళ కబడ్డీ జట్లు ఈ పోటీల్లో పాల్గొంటారని ఈనెల 27వ తేదీన ఎస్జీఎస్ కళాశాల క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి పోటీలను రాష్ట్ర హోం శాఖ మాత్యులు తానేటి వనిత ప్రారంభిస్తారని మార్చి ఒకటవ తేదీన ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం సాంస్క ృతిక యువజన శాఖ మంత్రి ఆర్కే రోజా పాల్గొని బహుమతి ప్రధానం చేస్తారని సామినేని ఉదయభాను తెలిపారు. మూడు రోజులపాటు జరగనున్న ఈ పోటీలలో విజేతలకు మొదటి బహుమతి లక్ష రూపాయలు రెండవ బహుమతి 75 వేల రూపాయలు మూడో బహుమతి 50 వేల రూపాయలు నాలుగో బహుమతిగా 25 వేల రూపాయలను సామినేని వెంకట మల్లికార్జున ప్రసాద్ మెమోరియల్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలు ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఫ్లడ్ లైట్ల వెలుతురులో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలను సామినేని చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ నేతలు విజయ్ కోచ్ గంట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువకులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

- కాంగ్రెస్ నేత,శ్రీ రక్షా ఫౌండేషన్ అధ్యక్షుడు, సునీల్ రావూర్ పిలుపు



బళ్లారి మనం ప్రతినిధి యువకులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు, శ్రీరక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు, సునీల్ రావూరు పేర్కొన్నారు. నగరంలోని ఎస్, జి, కళాశాల క్రీడామైదానంలో, బుద్ధ బసవ అంబేద్కర్ సాంస్కృతిక కళ ట్రస్ట్, శ్రీ రక్షా ఫౌండేషన్, సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఇంటర్ స్టేట్ వాలీబాల్ క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు అనుక్షణం చదువులు ఒత్తిడిలో మునిగి ఉంటారని, కొద్దిసేపు క్రీడల్లో పాల్గొనడం ద్వారా మనసుకు ఉల్లాసం కలిగి చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుంది అన్నారు అంతేకాకుండా శరీరానికి వ్యాయామం కలిగి, ఆరోగ్యవంతులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. అందువల్ల యువత ప్రతిరోజు క్రీడల కోసం కొద్దిసేపు సమయాన్ని కేటాయించడంతో పాటు, స్నేహభావంతో ఇలాంటి క్రీడా పోటీలలో పాల్గొనాలని కోరారు. క్రీడలలో గెలుపు ఓటములపై దృష్టి సారించక, వినోదం కోసమే ఆడాము అన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాలలో, కాంగ్రెస్ నాయకులు కొలగల్లు, అంజిని, సతీష్ కాంద్ర, రుద్రముని శాస్త్రి,హనుమంతు, మంజునాథ్, రేవన్న, క్రీడాభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న ఆర్జెడి ప్రతాపరెడ్డిని రీకాల్ చేయాలి

బహుజన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డా.సందే మాధవరావు



మనం న్యూస్: గుంతకల్ రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ విధులను సక్రమంగా నిర్వహించవలసిన అధికారి ఆర్ జే డి ప్రతాప్ రెడ్డి గారు నేడు పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో అధికార దుర్వినియోగం నకు పాల్పడుతూ ఎన్నో విధాలుగా ఉపాధ్యాయులను ప్రలోభలో పెడుతూ రిజర్వేషన్ వర్గాలకు చెందిన బహుజన ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేసి ఏదో విధంగా అధికార పార్టీకి చెందిన వ్యక్తులను గెలిపించాలని తన బాధ్యతలను విస్మరించి చేయడం మంచి పద్ధతి కాదు ఉపాధ్యాయులకు సమాజంలో విలువలు లేనివిధంగా చేయడం ఆయన యొక్క విజ్ఞత ,సంస్కారం ఏ పాటిదో తెలుస్తుంది. ఇప్పటికైనా ఆయన యొక్క వ్యవహార శైలి రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించడం జరిగింది కాబట్టి వెంటనే ఆర్జెడి ప్రతాపరెడ్డి గారిని ఎన్నికల సంఘం రీ కాల్ చేయాలని బహుజన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ సందే మాధవరావు విజ్ఞప్తి చేశారు. ఇందులో మాజీ విద్యార్థి నాయకులు రాఘవేంద్ర దళిత సేన నాయకులు గోపాల్ పార్స్ జిల్లా కన్వీనర్ రమేష్ ,సభ్యులు అరవింద్,గిరి, వెంకట్ పాల్గొన్నారు.

# తారకరత్న చిత్రపటానికి నివాళులు అర్పించిన సవితమ్మ



పెనుకొండ మనం న్యూస్ ఫిబ్రవరి 19 స్థానిక పట్టణంలోని సవితమ్మ తన పార్టీ కార్యాలయంలో,ప్రముఖ సినీ నటులు నందమూరి తారకరత్న హఠాస్మరణం సందర్భంగా తారకరత్న చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి సవితమ్మ నివాళులర్పించారు. తారకరత్న హఠాన్ మరణం చెందడం బాధాకరం అని, తారక రత్న ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు .ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మాధవ నాయుడు, గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, మాజీ మండల కన్వీనర్ శ్రీ రాములు, తోటగిరి సుబ్రహ్మణ్యం, తిపేంద్ర నాయుడు, అరుణ్ రెడ్డి, బాబుల్ రెడ్డి, నంజుండా, వాసుదేవరెడ్డి, మణికంత, దాదు, మంజునాథ్, భాస్కర్ రెడ్డి ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల దాడులు

- గ్రామ దేవతల పండుగలు, తీర్థాలలో పోలీసు బందోబస్తు
- జిల్లా ఎస్పీ గౌతమిశాలి



అనకాపల్లి , ఫిబ్రవరి 19 (మనం న్యూస్): అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమిశాలి వారి ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, ఇసుక, గంజాయి, పశువులు అక్రమ రవాణా, కోడిపందాలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, కేసులు నమోదు చేశారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా జిల్లాలోని శివాలయాలను దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం, తిరునాళ్లు, స్నాన ఘట్టాలు, క్యూలైన్లు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ క్రమబద్ధీకరించడం, దొంగతనాలు జరగకుండా క్రైమ్ పోలీసులు తదితర ఏర్పాట్లు పై జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ క్రైమ్స్ శ్రీ పి.సత్యనారాయణ రావు పర్యవేక్షణలో డీఎస్పీలు కె.ప్రవీణ్ కుమార్, మల్ల మహేశ్వరరావు, పి. శ్రీనివాస రావు లు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.అనకాపల్లి జిల్లా పోలీసులు జూదం, కోడిపందాలు ఆడుతున్న వారిపై దాడి చేసి 8 కేసులు నమోదు చేసి, 37మందిని అరెస్టు చేసి, రూ.77,920/- నగదు, 12 మోటార్ సైకిళ్ళు, 9 పందెం కోళ్ళు ను స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 16 మందిపై కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 9 మంది పై కేసులు నమోదు చేశారు. ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న 136 మందిపై కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 422 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.89,660 లను విధించారు. ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 14 మందితో యాప్ డౌన్లోడ్చేయించారు. ఇప్పటి వరకు 5,09,562 మంది యాప్ డౌన్లోడ్ చేయించగా, 1,88,695 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు. జిల్లా పోలీసులు వాహన తనిఖీలు, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, లాడ్జ్ లు, దాబాల లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. గ్రామ దేవతల పండుగలు, తీర్థాలలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తూ, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నారు. పోలీసు అధికారులు రాత్రి గస్తీ లో సస్పెక్ట్ షీట్ హోల్డర్స్ ను తనిఖీ చేస్తూ, అనుమానాస్పద వ్యక్తులను ఫిన్స్ పరికరంతో వేలిముద్రల ద్వారా నేరచరిత్ర తెలుసుకునేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నారు. మహిళా పోలీసులు తమ పరిధిలోని గ్రామస్తులకు, విద్యార్థులకు సైబర్ క్రైమ్స్, ఓటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి లోన్ ఇస్తామని చెప్పి జరిగే మోసాల గూర్చి మరియు ర్యాగింగ్, మహిళా చట్టాలు, దిశ యాప్ ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తున్నారు.

# ఆ రోజులు ఇంకరావు నేస్తం!



కలిదిండి, ఫిబ్రవరి 19, మనం న్యూస్: విద్యార్థుల సమ్మేళనం కలిదిండి, ఏరా.... బాబాయ్... ఎలా ఉన్నావ్ ? అబ్బా... చాలా కాల మైయింది రా... నిన్ను చూసి... లాంటి ఆత్మయ పలకరింపులతో ఆరు తెగల పాడు జిల్లా పరిషత్ హై స్కూల్ ఆదివారం సందడిగా మారింది. కొంతమంది మూడు నెలల ముందు నుంచే కష్టపడి అప్పుడు వారితో చదువుకున్న స్నేహితుల సెల్ నంబర్లు, చిరునామాలు సేకరించి వారికి సమాచారం అందజేసి ఒకే చోట కలిపారు. ఆరు తెగల పాడు జిల్లా పరిషత్ హై స్కూల్ 1991-1992సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడిపారు. పాఠశాల రోజులన్నీ గుర్తుకు తెచ్చుకుని మనసారా నవ్వుకున్నారు. ఒక చోట చేరి కబుర్లు చెప్పుకున్నారు. జీవితంలో ఉన్నతంగా ఎదిగిన మిత్రులు చూసి ఆనందించారు. సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు. ఆలనాటి ఉపాధ్యాయులైన శేషగిరిరావు, ఐ రామారావు, ప్రభావతి, నరసింహారాజు, హై స్కూల్ హెచ్ఎం బీవి వెంకట్రావులనుపూర్వ విద్యార్థులు సాల్వులు కప్పి సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా అలనాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ మేము చదువు చెప్పిన విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉంటే ముందుగా గర్వించేది గురువులేనని అన్నారు. మమల్ని గుర్తుంచుకొని మాకు చేసిన చిరు సత్కారం మా హృదయాలలో మా నిలుచుండు పోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన మూడు మండలాల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, మదన్ మోహన్, శేషు, సత్యనారాయణ, రాంబాబు, సర్పంచులు అల్లూరి మంగారావు, ఉప్పలపాటి నాగమణి, నాగ వీర కుమార్, నీలిమ, పద్మారాణి, ఉపసర్పంచ్ రాజు, ఎం సుజాత, శివ సురేష్ కుమార్, 40 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం బోల్తా.. ముగ్గురు యువకులు దుర్మరణం



అనంతగిరి పిబ్రవరి 19 మనం న్యూస్ : బొర్రా మహాశివరాత్రి జాతర తిలకించి తిరిగి ప్రయాణంలో నిద్రమత్తులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి లంగుపర్తి పంచాయతీ రాయిపాడు మలుపువద్ద లోయలో పడి ముగ్గురు యువకులు దుర్మరణంచెందారు వివరాలు హుకుంపేటపేట మండలం బూర్జ పంచాయితీ ఎగువసాలితేంగ్ గ్రామానికి చెందిన బుట్టన్న గణేష్ రాంబాబు అను ముగ్గురు యువకులు దూర్మారణం చెందినట్టు సమీప గ్రామస్థులు తెలిపారు అనంతగిరి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు ధర్యాప్తులో భాగంగా పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి కి తరలించారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



తాళ్లపూడి, 19 ఫిబ్రవరి (మనం న్యూస్) : రోడ్ ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చిడిపి శివారు బల్లిపాడు వద్ద జరిగింది. తాళ్ళపూడి పోలీస్ ల వివరలు ప్రకారం ఆరుగోలను గ్రామానికి చెందిన ఏ.సి. మేకానికర్ అడ్డగర్ల సురేష్ కుమార్ మోటార్ బైక్ పై తాళ్ళపూడి వచ్చి శనివారం రాత్రి తిరిగి వెళుతుండగా కొవ్వూరు వైపు నుండి ఎదురుగా అదుపు తప్పి స్పీడుగా వస్తున్న కారు ఢీ కొని సురేష్ కు బలమైన గాయాలు అయ్యాయి. సురేష్ తో పాటు బైక్ పై ఉన్న స్నేహితుడు అడబాల్ సురేష్ కు గాయాలు అయ్యాయి. తండ్రి సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాళ్ళపూడి ఎస్సు కె.వి.రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తారకరత్న భౌతిక కాయానికి నివాళులర్పించిన శ్రీధర్ చౌదరి

ఉరవకొండ ఫిబ్రవరి 19 (మనం న్యూస్)అనంతపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్,శ్రీధర్ చౌదరినందమూరి తారకరత్న పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించడం జరిగినది. ఆయన వెంట నివాళులర్పించిన జిల్లా నాయకులు మాజీ గ్రంధాలయ చైర్మన్ గోసి మొయిద్దీన్.తెలుగుయువత మాజీ అధ్యక్షులు పీసీ కొండయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాత్రేనికోన డిప్యూటీ తహశీల్దార్‌కు మాతృ వియోగం



కాత్రేనికోన, ఫిబ్రవరి 19 మనం న్యూస్ : కాత్రేనికోన డిప్యూటీ తహశీల్దార్ జాన్సి తల్లి గెడ్డాడి సావిత్రి (65) ఆదివారం మధ్యాహ్నం ఆకస్మికంగా మృతి చెందారు. ఆమెకు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆమె అర్ ఎం పి వైద్యురాలు గా జీవితాంతం ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారు.తహశీల్దార్ మృత్యుంజయ రావు, నడవపల్లి సర్పంచ్ దొమ్మేటి పల్లవి వెంకట్రావు, ఎంపిటిసి అక్కల శ్రీధర్,, డాక్టర్ కనకాల భైరవ స్వామి, పాకలపాటి సత్యమాంబిక వర్మ , గ్రంధి నారాయణ మూర్తి తదితరులు మృత దేహాన్ని సందర్శించి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

# శ్రీ సూర్యనారాయణ స్వామి సుప్రభాతం గానం చేయడం నా పూర్వ జన్మ సుకృతం

పాలకొల్లు, ఫిబ్రవరి 19,మనం ప్రతినిధి: సేవ్ టెంపుల్స్ భారత్ సంస్థ సమర్పణలో డా. గజల్ శ్రీనివాస్ గానం చేసి స్వరపరిచిన శ్రీ సూర్యనారాయణ స్వామి సుప్రభాత గీతాల ఆడియోను కోడిగట్టు శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి ,( పాలకొల్లు) ఉదయం 10.30 ని.లకు పూజా విధితో . ఆలయ ప్రాంగణం లో వేలాదిమంది భక్తుల సమక్షంలో సమర్పించారు. ప్రత్యక్ష దైవమైన శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి తెలుగులో సుప్రభాతం గానం చేయడం నా పూర్వ జన్మ సుకృతమని , భక్తులందరూ సుప్రభాతం విని స్వామి వారి శక్తి, వైభవాన్ని అర్థం చేసుకోవాలని జ్ ఆత్మశక్తిని గాయకులు డా.గజల్ శ్రీనివాస్ అన్నారు. సుప్రభాతాన్ని కోరుప్రోలు మాధవరావు, భక్తిగీతాలను డా.ముకుంద శర్మ రచించారు. ఈ కార్యక్రమంలో సేవ్ టెంపుల్స్ భారత్ జాతీయ కార్యదర్శి మెడికొండ శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు తటవర్తి కృష్ణమూర్తి, భారతీయ విద్యా భవన్స్ డైరెక్టర్ వి.ఎస్. మూర్తి, రావూరి అప్పారావు, అడ్డాల వాసుదేవరావు, రావూరి జవహర్ లాల్ నెహ్రూ, ఎమ్ .రామదాసు, వీరాజీ, తాళాబత్తుల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కుండలేశ్వర స్వామికి అభిషేకాలు



కాత్రేనికొన ఫిబ్రవరి 19 ( మనం న్యూస్) : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మండలం లోని దక్షిణ కాశిగా పేరొందిన కుండలేశ్వరంలోని శ్రీ పార్వతీ సమేత కుండలేశ్వర స్వామికి శనివారం అర్ధరాత్రి అత్యంత వైభవంగా లింగోద్భవ అభిషేకాలు నిర్వహించారు.ముందుగా వినాయక పూజతో అభిషేకాలు ప్రారంభమయ్యాయి.పాలు,పెరుగు, తేనె, నెయ్యి,ఎండ్ల రసాలు, విభూది, గంధం ఇలా అనేక రకాల ద్రవ్యాలతో వేద మంత్రోచ్ఛరణ మధ్య అభిషేకాలు సాగాయి. చివరిలో పన్నీరు, గంగాజలంతో స్వామివారి అభిషేకం పూర్తయింది. ఆలయ పూజారి కాళ్ళకూరి కామేశ్వరరావు అధ్వర్యంలో వేద పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహాలింగోద్భవ కాల సమయంలో అత్యంత పవిత్రమైన లింగోద్భవ పూజ నిర్వహించి అభిషేకాలు పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

# పసుపు రైతులతో సమావేశమైన ఏఓ మధుసూదనరావు



గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 19(మనం న్యూస్) : ఎఎస్ఆర్ జిల్లా, గూడెంకొత్తవీధి మండలం, దామనపల్లి పంచాయతీ, బొర్రామామిడి గ్రామంలో పసుపు రైతులతో శనివారం మండల వ్యవసాయ అధికారి టి.మధుసూదనరావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసుపు శాంపిల్స్ ఉన్నతాధికారులకు చూపించటం జరిగిందని, పసుపు కొనుగోలుకు అధికారులు సానుకూలంగా స్పందించారని దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ పసుపు శాంపిల్స్ జిల్లా కలెక్టర్‌కు కూడా చూపించడం జరిగిందని ఆయన తెలిపారు. త్వరలో అధికారుల సూచనల మేరకు పసుపు కొనుగోలు చేసే అవకాశం ఉందని అన్నారు. దళారుల మాటలు నమ్మి విని తక్కువ ధరకు పసుపుని విక్రయించవద్దని అయన గ్రామస్తులకు సూచించారు.

# ఎత్తిపోతల కాల్వలో స్నానానికి దిగి వ్యక్తి మృతి



తాళ్లపూడి, 19ఫిబ్రవరి (మనం న్యూస్) : తాళ్ళపూడి మండలం వేగేశ్వరపురం ఎత్తిపోతల పంప్ హౌస్ వద్ద గల కాల్వలో స్నానం కోసం నీటిలో దిగి ప్రమాదవశాత్తు యువకుడు మృతి చెందిన సంఘటన తాళ్ళపూడి మండలం లో ఆదివారం చోటు చేసుకుంది. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి తాడితోట నుండి 6 గురు స్నేహితులు సరదాగా వచ్చారు. వస్తు వారు కూడా బిర్యానీ, మద్యం తెచ్చుకుని సరదాగా గడిపి వేగేస్వరపురం కాల్వలో స్నానానికి దిగారు. మాత శ్రీను అనే యువకుడు మద్యం మత్తులో నీటి లో మునిగి పోయాడు. విగతజీవుడై కాలవ నీటిలో స్నానము చేస్తోన్న వారి కాళ్ళకు మృత దేహం తగలడం తో విషయం బయటకు వచ్చింది. 108 లో తాళ్ళపూడి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మృతి చెందినట్లు నిర్ధారించారు. ఏ.ఎస్సు ప్రసాద్ వివరాలు సేకరిస్తున్నారు. తాళ్ళపూడి ఎస్సు కె.వి.రమణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసున్నట్లు తెలిపారు. మృతునికి 30 సంవత్సరాలు కాగా భార్య, ఇద్దరు పిల్లలున్నట్లు సమాచారం

## శైవ క్షేత్రాలలో ఘనంగా మహాశివరాత్రి పూజలు



శాంతిపురం, ఫిబ్రవరి 19, మనం న్యూస్: మండలంలోని పలు శైవ క్షేత్రాలలో మహాశివరాత్రి పురస్కరించుకొని పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయాలలో స్వామివారికి రాత్రంతా విశేష అభిషేకాలు నిర్వహించారు,భక్తులు దేవాలయాలలో రాత్రంతా పూజా కార్యక్రమాల్లో పాల్గొని జాగరణ చేసారు పరమేశ్వరుడు విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చాడు. ప్రముఖంగా అబకలదొడ్డి లోని సోమేశ్వరస్వామి ఆలయంలో, తుమ్మిసి శివాలయంలో, రాళ్ళబుదుగురు లోని ఈశ్వరాయలలో పార్వతి పరమేశ్వరులకు కళ్యాణోత్సవాలను అంగరంగ వైభవంగా జరిపారు. మహాశివరాత్రి పురస్కరించుకొని దేవాలయాలకు ప్రజలు అశేషంగా తరలివచ్చారు. దేవాలయ ఉత్సవమూర్తులను గ్రామ వీధులలో ఊరేగింపుగా వచ్చి ప్రజలకు దర్శనమిచ్చారు. పలు దేవాలయాలు సాంస్కృతిక కార్యక్రమాలు పండరి భజన కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయాలకు విచ్చేసిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఆలయ భూముల ఆదాయ అవకతవకలపై బహిరంగ చర్చ జరగాలి

**-వాళీశ్వరస్వామి ఆలయ అర్చకులు లోకనాథం**



రామసముద్రం ,ఫిబ్రవరి 19, మనం న్యూస్: రామసముద్రం మండలం ఆర్.నడింపల్లె సమీపంలో ని వాళీశ్వరాలయం మాన్యం భూముల ఆదాయంలో అవకతవకలు జరిగాయని కొందరు బలసముద్రం గ్రామస్తులు ఆరోపించడం సమంజసం కాదని ఆలయ అర్చకులు లోకనాథం ఆక్షేపించారు. శుక్రవారం కొన్ని మీడియాలలో ఆలయ భూముల ఆదాయంలో అవకతవకలు జరిగాయన్న ఖదనాలపై ఆయన స్పందించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు గత 25 ఏళ్లుగా వాళీశ్వరాలయం లో తాను ఆధ్యాత్మిక చింతన తో స్వామి వారి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, పూజలు,అభిషేకం, ధూప దీప నైవేద్యం కోసం ఆలయ ఎండోమెంట్ అధికారులు తనకు నెలకు రెండు వేల రూపాయలు ఇస్తున్నారన్నారు. సుమారు 5 కిలోమీటర్ల కొండ ఎక్కి ఆలయంలో పూజలు చేయాల్సి ఉండగా కొండ ఎక్కడానికి ట్రాక్టర్ గాని,ద్విచక్ర వాహనం గాని ఉపయోగించాలని వీటికి అయ్యే ఖర్చు తనకు ఇచ్చే జీతం లొనే ఖర్చు చేస్తున్నట్లు అర్చకులు తెలిపారు. ఇన్ని ప్రయాసలకు ఓర్చుకొని స్వామివారికి సేవ చేయాలనే భావనతో ఉంటే తనపై ఆరోపణలు చేయడం ఏమాత్రం సమంజసం కాదని ఆయన చెప్పారు. ఆలయ కమిటీ ఏర్పాటు కు తాను ఎప్పుడు వ్యతిరేకి కాదని అలాగే ఆలయ భూములు సాగుచేస్తున్న గుత్తే దారు రైతులకు వేలంపాటలో భూములు కేటాయించి వార్షిక ఆదాయం పెంచుకోవలన్న గ్రామస్తుల నిర్ణయానికి తాను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సోమవారం స్వామివారి ఉత్సవాలు ముగిసిన తరువాత ఆలయ దాతలు, గ్రామస్తుల,పెద్దల సమక్షంలో తనపై వచ్చిన ఆరోపణలపై బహిరంగ చర్చ జరపడానికి నిర్ణయించినట్లు అర్చకులు లోకనాథం స్పష్టం చేసారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం లో గ్రామోత్సవం



కాణిపాకం, ఫిబ్రవరి 19, మనం న్యూస్: కాణిపాకం శ్రీ స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం నందు నిన్న మహా శివరాత్రి సందర్భంగా ఈరోజు ఉదయం వృషభ వాహనంపై శివపార్వతుల గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్ర మానికి ఉభయదారులుగా కాణిపాకం చెందిన విజయ్, మూర్తి, నిర్వహిస్తారు.

# హీరో మోటోకార్ప్ హైటెక్ 110సీసీ విడుదల

తిరుపతి, ఫిబ్రవరి 19, మనం న్యూస్ : హీరో మోటోకార్ప్ నూతనంగా తయారు చేసిన హైటెక్ 110 సిసి-ఎక్సఓఓఎం స్కూటర్ ను ఆదివారం మార్కెట్లో విడుదల చేశారు.స్థానిక రేణిగుంట రోడ్డు లో ఉన్న హీరో షో రూం లో జరిగిన కార్యక్రమంలో చీఫ్ గ్రోత్ ఆఫీసర్ రంజివ్ జిత్ సింగ్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా హీరో మోటోకార్ప్ దేశాన్ని అకట్టుకున్న ఐ కానిక్ బ్రాండ్లను పరిచయం చేసిందన్నారు.హీరోక్స్వామ్ శైలీ,పనితీరుతో స్కూటర్ సెగ్మెంట్ని పునర్నిరించడానికి తమ ప్రయాణంలో కొత్త మలుపు తీసుకుంటున్నామని తెలిపారు.కొత్త హీరో అనేది దేశ అవసరాలపై లోతైన అవగాహన,పోర్టిపోలియోను బలోపేతం చేయడంలో ఉత్తేజకరమైన గైడ్ కోసం ఆవిష్కరణలో ముందంజలో ఉన్నామన్నారు.షీట్ డ్రమ్, కాస్ట్ డ్రమ్,కాస్ట్ డిస్క్ అనే మూడు వేరియంట్లలో కొత్త ద్విచక్రవాహనాన్ని ప్రవేశపెట్టామన్నారు.హీరో ఎల్ఎక్స్-షీట్ డ్రమ్,వద్ద .73,349 రూ.76,499 విఎక్స్ -కాస్ట్రమ్,రూ.81,399కి జన్ఎక్స్-కాస్ట్రమ్ లభిస్తాయన్నారు.తొలిసారిగా వినియోగదారులకు ఇది మెరుగైన భద్రతను అందిస్తుందన్నారు.రైడర్ టర్న్ తీసుకున్నప్పుడు, మలుపుల్లోకి వెళ్లినప్పుడు కార్నర్ బెండింగ్ లైట్స్ చీకటి మూలలో ఉన్న ప్రాంతాలను ఎదురులేని ప్రకాశవంతమైన,స్పష్టమైన కాంతితో ప్రకాశింపజేస్తుందన్నారు. రైడర్ రాత్రి పూట రైడింగ్ను చేసేలా నిర్ధారిస్తుందన్నారు. ఇది బిఎస్-6 కంప్లైట్ ఇంజిన్ వస్తుంది.ఇందులో హీరో మోటోకార్ప్ శక్తివంతమైన ఐ3ఎస్ టెక్నాలజీ ఉందన్నారు. బ్లూటూత్ కనెక్టివిటితో కూడిన కొత్త డిజిటల్ స్పీడోమీటర్,సైడ్ స్టాండ్ ఇంజిన్-కట్-ఆఫ్ స్కూర్ టెక్ ప్రొఫైల్కు జోడిస్తుందని తెలిపారు.దీన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.




# సీఎం కోహినూర్ జిమ్నాస్టిక్స్ విజయవంతం..






**- చైర్మన్ ప్రవీణ్‌చే బహుమతులు ప్రదానం**

తిరుపతి ప్రెస్ క్లబ్, ఫిబ్రవరి 19, మనం న్యూస్: సీఎం కోహినూర్ జిమ్నాస్టిక్స్ - విజయవంతంగా ముగిసిందని గెలుపొందిన వారికి తెలంగాణతెలంగాణ టూరిజం చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్ బహుమతులు ప్రధానం చేశారు .మహానగరం హైదరాబాద్ సరూర్ గర్ ఇండోర్ స్టేడియంలో సీఎం కోహినూర్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్షిప్ 2023 మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహించి ఆదివారం ముగిసినట్లు తెలంగాణ టూరిజం చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోనీ హైదరాబాద్ నగరం సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం లో సీఎం కోహినూర్ రిథమిక్ జిమ్నాస్టిక్ ఛాంపియన్షిప్ 2023 మెన్స్,విమెన్ కాంపిటీషన్స్ జిమ్నాస్టిక్ తెలంగాణ అసోసియేషన్, కే స్పోరట్స్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 17 నుండి 19 వరకు నిర్వహించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆంజనేయ గౌడ్,తెలంగాణ స్టేట్ చైర్మన్ వేణుగోపాలచారి,తెలంగాణ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చైర్మన్ ఉప్పల్ శ్రీనివాస్, తెలంగాణ టూరిజం చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్ జిమ్నాస్టిక్ అసోసియేషన్ పాట్రన్ గెలుపొందిన క్రీడా కారులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,ఆంధ్ర జిమ్నాస్ అసోసియేషన్ నుండి శివప్రసాద్ పాల్గొన్నారు.

# మత సామరస్యానికి నిర్వచనంలో
# మారిన మదనపల్లి ప్రజలు

**- టూ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.మురళీకృష్ణ కితాబు**

మదనపల్లె, ఫిబ్రవరి 19, మనం న్యూస్ : మదనపల్లి పట్టణంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మరియు కదిరి రోడ్డులోని టిప్పు సుల్తాన్ మైదాన ప్రాంతంలో జరుగు ఇస్తిమా సందర్భంగా అన్నమయ్య జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కె.కేశప్ప పర్యవేక్షణలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశామని సిఐ తెలియచేశారు.శనివారం రాత్రి నీలకం ఠేశ్వరస్వామి పుష్ప పల్లకి,చాందిని బండ్లు,సాంస్కృతిక కళాబృందాల వాహనాలు చౌడేశ్వరి సర్కిల్ నుండి పల్లె క్రాస్ మీదుగా టిప్పు సుల్తాన్ మైదాన ప్రాంతాల మీదుగా నీరుగట్టువారి



పల్లికి ఊరేగింపుగా వెళుతున్న సమయంలో టిప్పు సుల్తాన్ మైదాన ప్రాంతాలలో ఇస్తిమ సందర్భంగా వేలాదిమంది ముస్లిం సోదరులు పరమత సహనానికి ప్రతీకగా ఇస్తిమా కమిటీ పెద్దల సూచనలు మేరకు ఇస్తిమాకు విచ్చేసినటువంటి యువకులు చేయిచేయి కలిపి శ్రీ నీలకంఠేశ్వర స్వామి పుష్పపల్లకి చాందిని బండ్లు సాంస్కృతిక కళాబృందాల న్నింటినీ కూడా ఎలాంటి చిన్న అవాంతరాలకు ఆస్కారం లేకుండా పోలీస్ అధికారులతోపాటు వారు కూడా దగ్గర ఉండి ఉత్సవ ఊరేగింపును ఇస్తిమా జరుగు ప్రదేశం నుండి కదిరి మెయిన్ రోడ్డులోనికి పంపించడం అభినందనీ యమని మదనపల్లి టూ టౌన్ సీఐ పేర్కొన్నారు.ఈ సంద ర్భంగా మదనపల్లి శాసన సభ్యులు ఎం.నవాజ్ భాషా యొక్క సహకారంతో మరియు ఇస్తిమా కమిటీ మరియు పెద్దల సహాయ సహకారా లతో ఊరేగింపు ప్రశాంతంగా జరగడం పట్ల నీలకం ఠేశ్వర స్వామి చైర్మన్ శ దండు రామాంజులు, ఆలయ ధర్మకర్త గుడి రామాంజులు అన ంత మునిశే ఖర్,కిరణ్,కప్పల భాస్కర్,దండు ఆనంద్ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ బందోబ స్తులో మదనపల్లి టూ టౌన్ ఎస్.ఐ.జి చంద్ర మోహన్ వన్ టౌన్ ఎస్.ఐ హరిహర ప్రసాద్ తాలూకా ఎస్.ఐ.చంద్రశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

చంద్రగిరి, ఫిబ్రవరి 19, మనం న్యూస్ : తిరుపతి రూరల్ లక్ష్మిశ్రీనివాస నగర్ లోని టీటీడీకాలనీ లో శ్రీశైలం తరహాలో నిర్మితమైనశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానమునందు ఆదివారం ఉదయం 7 గంటలకు రుద్రాభిషేకం గావించి, విశేషాలంకరణ నిర్వహించి, భక్తులకు సర్వదర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం స్పర్శ పాలాభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ సాయంత్రం4 గంటల నుండి6 గంటలు వరకు శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారికి దివ్య మంగళ కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 7 గంటలునుండి 8 గంటలు మధ్య ధ్వజా వరోహణము గావించిరి. ఈ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్తలు ఎ. చెంగారెడ్డి , ఎ. ఉమాపతి, ఆలయ అర్చకులుజె.దివాకర్ శర్మ,జె. ధర్మేంద్ర శర్మ, డి. కె. వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.





## బీసీసీఐని ఒప్పించాడు.. సౌ'స్వ'రాష్ట్రను గెలిపించాడు



న్యూఢిల్లీ: టీమిండియా పేసర్ జయదేవ్ ఉనద్కత్ సారధ్యంలో రంజీ ట్రోఫీ 2022-23 సీజన్ ఛాంపియన్‌గా సౌరాష్ట్ర జట్టు అవతరిం చింది. గత 3 సీజన్లలో ఈ జట్టు ఛాంపియ న్‌గా నిలవడం ఇది రెండోసారి. 2019-20 సీజన్‌లో సైతం ఉనద్కత్ సారధ్యంలో సౌరాష్ట్ర దేశవాలీ ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్లో సౌరాష్ట్ర.. బెంగాల్‌పై 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి, ఓవరాల్‌గా నాలుగోసారి టైటిల్‌ను కైవసం చేసుకుంది. సౌరాష్ట్ర తొలిసారి 1935-37 సీజన్‌లో.. ఆతర్వాత 1943-44 సీజన్లో రంజీ టైటిల్‌ను సాధించింది.ఇదిలా ఉంటే, స్వదేశంలో ఆసీస్‌తో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2023లో తొలి రెండు టెస్టుల కోసం ఎంపిక చేసిన టీమిండియాలో సౌరాష్ట్ర కెప్టెన్ జయదేవ్ ఉనద్కత్‌కు చోటు లభించిన విషయం తెలిసిందే. అయితే వివిధ సమీకరణల దృష్ట్యా రెండు మ్యాచ్‌లో అతనికి తుది జట్టులో స్థానం లభించలేదు. ఈ మధ్యలో తన సొంత జట్టు సౌరాష్ట్ర రంజీ ఫైనల్ ఆడాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో ఎలాంటి మూడో థాట్ పెట్టుకోని ఉనద్కత్.. తనను టీమిండియా నుంచి రిలీవ్ చేయాల్సిందిగా బీసీసీఐ పెద్దలను అభ్యర్థించాడు. తనను రిలీవ్ చేస్తే, తన సౌరాష్ట్ర తరపున ఫైనల్ మ్యాచ్‌లో పాల్గొంటానని కోరాడు. ఉనద్కత్ విన్నపాన్ని మన్నించిన బీసీసీఐ.. అతను కోరిన విధంగానే టీమిండియా నుంచి రిలీవ్ చేసింది. దీంతో సౌరాష్ట్ర తరపున ఫైనల్ మ్యాచ్ ఆడేందుకు మ్యాచ్‌కు వేదిక అయిన ఈడెన్ గార్డెన్స్‌లో రెక్కలు కట్టుకుని వాలిపోయాడు ఉనద్కత్. తన సారధ్యంలో సౌరాష్ట్రను రెండోసారి ఛాంపియన్‌గా నిలపడమే లక్ష్యంగా బరిలోకి దిగిన అతను.. అనుకున్న విధంగానే అన్నీ తానై సౌరాష్ట్రను గెలిపించుకున్నాడు. ఫైనల్లో ఏకంగా 9 వికెట్లు (3/44, 6/85) పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు సైతం గెలిచాడు. ఉనద్కత్‌కు తన జట్టును గెలిపించుకోవాలన్న తపన, ఆకాంక్షను చూసి క్రికెట్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. జాతీయ జట్టు తరపున ఆడే అవకాశం రాకపోతేనేం, తనకు ఎంతగానో గుర్తింపు తెచ్చిన జట్టుకు ఆడాలన్న అతని కమిట్మెంట్‌కు జేజేలు పలుకుతున్నారు. ఈ సీజన్‌లో కేవలం 4 మ్యాచ్‌లు మాత్రమే ఆడిన ఉనద్కత్.. 13.88 సగటున 26 వికెట్లు పడగొట్టాడు.

# ఆసీస్ భరతం పట్టిన జడ్డూ..

### 10 వికెట్లు తీసిన స్పిన్నర్లు
### రెండో టెస్టులో టీమిండియా ఘన విజయం
### 2-0తో సిరీస్ ఆధిక్యం



న్యూఢిల్లీ: నాలుగు టెస్టుల బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భారత్ 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రెండో టెస్టు మ్యాచ్‌లో టీమ్‌ఇండియా అనూహ్య రీతిలో విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఒక్క పరుగు వెనుకబడిన భారత్.. కీలకమైన రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్‌ను స్వల్ప స్కోరుకే కట్టడి చేసి మరీ గెలవడం విశేషం. మూడో రోజు తొలి సెషన్‌లో జరిగిన నాటకీయ పరిణామాలే టీమ్‌ఇండియా విజయానికి సోపానాలుగా మారాయి. ఢిల్లీ వేదికగా జరిగిన రెండో టెస్టు మ్యాచ్‌లో భారత్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులు చేయగా.. భారత్ 262 పరుగులు చేసింది. దీంతో ఒక్క పరుగు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ఆడిన ఆసీస్ 113 పరుగులకే కుప్పకూలింది. అనంతరం 115 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమ్‌ఇండియా నాలుగు వికెట్లను కోల్పోయి విజయం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లు రవీంద్ర జడేజా (7/42), రవిచంద్రన్ అశ్విన్ (3/59) ఆసీస్ భరతం పట్టారు. ఈ మ్యాచ్‌లో జడేజా 110 పరుగులకు పది వికెట్లు పడగొట్టాడు. ఇవే టెస్టుల్లో అతడి అత్యుత్తమ గణాంకాలు కావడం విశేషం.

**ఒకే ఒక్క సెషన్.. జడ్డూ మాయ**

తొలి రెండు రోజుల ఆటలో భారత్, ఆసీస్ సరిసమాన ప్రదర్శనతో అలరించాయి. అయితే మూడో రోజు తొలి సెషన్ మాత్రం టీమ్‌ఇండియాదే. మరీ ముఖ్యంగా భారత టాప్ ఆల్రౌండర్ రవీంద్ర జడేజా ముందుండి నడిపించాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఓవర్‌నట్ 61/1 స్కోరుతో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఆసీస్‌కు భారత స్పిన్ ద్వయం అశ్విన్, జడేజా అడ్డుగా నిలిచారు. రెండో ఇన్నింగ్సో లక్ష్యం 200 పరుగులు దాటితే కష్టమేనన అంచనాల నేపథ్యంలో ఆసీస్ను 113 పరుగులకే ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించారు. కాస్త దూకుడుగా ఆడిన ట్రావిస్ హెడ్ (43)ను ఔట్ చేసి అశ్విన్‌ఇవాళ వికెట్ల వేటను ప్రారంభించగా..మిగతా పనిని జడేజా పూర్తి చేశాడు. హెడ్‌తో పాటు లబుషేన్ (35) మినహా ఎవరూ రెండంకెల స్కోరును చేయలేదంటే భారత స్పిన్నర్ల బౌలింగ్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మరోసారి స్టీవ్ స్మిత్ (9)ను అశ్విన్ ఔట్ చేశాడు. చివరి ఐదు వికెట్లను రవీంద్ర జడేజానే పడగొ ట్టాడు. అందులోనూ నలుగురు ఆసీస్ బ్యాటర్లను క్లీన్‌బౌల్డ్ చేయడం గమనార్హం. ఖవాజా 6, రెన్షా 2, హ్యాండ్స్‌కాంబ్ డకౌట్, అలెక్స్ క్యారీ 7, కమిన్స్ డకౌట్, లయన్ 8, మర్ఫీ 3 పరుగులు సాధించారు. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో మొత్తం పది వికెట్లూ భారత స్పిన్నర్లే తీశారు.

**పుజారాకు విన్నింగ్ షాట్..**

ఆసీస్ నిర్దేశించిన 115 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో భారత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. అద్భుతంగా బౌలింగ్ వేస్తున్న లయన్ బంతిని అర్థం చేసుకోవడంలో విఫలమైన టీమ్‌ఇండియా వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్ (1) కీపర్ అలెక్స్ క్యారీకి క్యాచ్ ఇచ్చాడు. రెండు ఇన్నింగ్స్‌లోనూ విఫలమైన రాహుల్‌పై విమర్శల దాడి పెరగడం ఖాయం. అయితే, కెప్టెన్ రోహిత్ శర్మ (31: 20 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు) దూకుడుగా ఆడాడు. ఈ క్రమంలో ఛెతేశ్వర్ పుజారా (31)తో జరిగిన సమన్వయలోపంతో రనౌట్ రూపంలో రోహిత్ పెవిలియన్‌కు చేరాడు. అయితే తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన విరాట్ కోహ్లి (20)తో కలిసి పుజారా ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. అయితే మర్ఫీ బౌలింగ్‌లో ముందుకొచ్చి ఆడబోయిన కోహ్లి స్టంపౌట్ అయిపోయాడు. ఇలా విరాట్ తన టెస్టు కెరీర్లో (180 ఇన్నింగ్స్‌లలో) తొలిసారి స్టంపౌట్ కావడం గమనార్హం. ఇదే క్రమంలో అంతర్జాతీయ క్రికెట్లో అన్ని ఫార్మాట్లు కలిపి 25వేల పరుగులను పూర్తి చేశాడు. తర్వాత బ్యాటింగ్కు వచ్చిన శ్రేయస్ (12) వేగంగా ఆడేందుకు ప్రయత్నించి పెవిలియన్‌కు చేరాడు. శ్రీకర్ భరత్ (23)తో కలిసి మరో వికెట్ పడనీయకుండా పుజారా జట్టును విజయతీరాలకు చేర్చాడు. విన్నింగ్ షాట్ కూడా పుజారాదే కావడం విశేషం. వందో టెస్టు మ్యాచ్ ఆడుతున్న పుజారాకు ఇదొక విన్నింగ్ గిఫ్ట్. తొలి ఇన్నింగ్స్‌లో డకౌటైన బాధలో ఉన్న పుజారాకు మ్యాచ్ విజయం ఊరటనిచ్చింది. ఆసీస్ బౌలర్లు లయన్ 2, మర్ఫీ ఒక వికెట్ తీశారు.

**తొలి హీరో అక్షర్ పటేల్..**

భారత్ విజయానికి పునాది వేసింది మాత్రం అక్షర్ పటేల్ ఇన్నింగ్సే.. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో చేసిన 263 పరుగులకు దగ్గరగా భారత్ వచ్చిందంటే దానికి కారణం అక్షర్. 139 పరుగులకే ఏడు వికెట్లు పడిన వేళ.. అశ్విన్ (37)తో కలిసి అక్షర్ పటేల్ (74) హాఫ్ సెంచరీ సాధించి జట్టును గౌరవప్రదమైన స్థానంలో నిలబెట్టాడు. లేకపోతే టీమ్‌ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో త్వరగా ఆలౌటై ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. విరాట్ కోహ్లి(44),రోహిత్ శర్మ (32) కూడా కీలకమైన పరుగులు రాబట్టారు. ఈ ఇన్నింగ్స్‌లోఆసీస్ బౌలర్‌లయన్ ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు.

## దూకుడుగా ఆడతారని ఊహించాం

### అందుకే అలా ప్లాన్ వేశాం కెప్టెన్ రోహిత్ శర్మ



న్యూఢిల్లీ: బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఢిల్లీ వేదికగా ఆసీస్‌తో జరిగిన రెండో టెస్టులో టీమ్ ఇండియా 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ విజయ ంలో నాలుగు టెస్టుల సిరీస్‌లో భారత్ 2-0 తేడాతో ఆధిక్యం సంపాదించింది. మ్యాచ్ ముగిసిన అనంతరం రోహిత్ శర్మ మాట్లాడాడు. 'మాకు అద్భుతమైన విజయం లభించింది. నిన్న మేం కాస్త వెనకబడ్డా ఈ రోజు తిరిగి పుంజుకుని మ్యాచ్ చేజిక్కించుకున్నాం. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ కంటే ఒక పరుగు తక్కువ చేసినప్పటికీ రెండో ఇన్నింగ్స్‌లో మేమే చివరిగా బ్యాటింగ్ చేయాల్సి ఉన్నందున వెనుకబడ్డమేమోనని భావించా. మా బౌలర్లు అద్భుతంగా రాణించారు. ఈ రోజు మొదటి సెషన్‌లో 9 వికెట్లు తీయడం అభిన ందనీయం. దీంతో అందుకు తగ్గట్టుగా సన్నద్ధమయ్యాం. బౌలింగ్ విషయంలో వారికి స్వేచ్ఛనిచ్చా. జడేజా, విరాట్ కోహ్లి.. అక్షర్ పటేల్, అశ్విన్ నెలకొల్పిన భాగస్వా మ్యాలు మాకు చాలా బాగా ఉపయోగపడ్డాయి. ఈ పిచ్‌పై 100 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడం అంత సులభంగా కాదు' అని రోహిత్ శర్మ వివరించాడు.

**అక్కడే మ్యాచ్‌పై పట్టు కోల్పోయాం: కమిన్స్**

'మొదటి ఇన్నింగ్స్‌లో 260 మంచి స్కోరు అనుకున్నాను. మా ఆటగాళ్లు బాగా పుంజుకున్నారు. కానీ, భారత్ బాగా బ్యాటింగ్ చేసింది. ఒకట్రెండు మంచి భాగస్వామ్యాలతో 260 మార్కును చేరుకోవచ్చు. మొదటి ఇన్నింగ్స్ వరకు సమంగా ఉన్నాం. తర్వాత మేం మ్యాచ్‌పై పట్టుకోల్పోయాం. దీనికంటే భిన్నంగా ఏం చేయొచ్చు అనే దానిపై, షాట్ల ఎంపికపై మేం సమీక్షించు కోవాల్సిన అవసరం ఉంది. రెండు మ్యాచ్‌లలో.. ముఖ్యంగా ఈ మ్యాచ్‌లో ఓటమి పాలుకావడం నిరాశకు గురి చేసింది' అని ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అన్నాడు.

**నా బౌలింగ్‌లో స్వీప్ షాట్ ఆడాలనుకోవద్దు: జడేజా**

మ్యాచ్‌లో పది వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన రవీంద్ర జడేజా మాట్లాడాడు. 'నేను నా బౌలింగ్‌ను ఆస్వాదిస్తున్నానని అనుకుంటు న్నాను. ఈ వికెట్లు నాకు సరిపోతాయి. ఎందుకంటే ఒక్కోసారి బంతి అనుహ్యంగా తిరిగితే కొన్నిసార్లు తక్కువగా స్పిన్ అవుతోంది. వారు (ఆస్ట్రేలియా బ్యాటర్లు) స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లు ఆడతారని, పరుగులు కోసం చూస్తున్నారని నాకు తెలుసు. కాబట్టి నేను వికెట్లను లక్ష్యంగా చేసుకొని బౌలింగ్ చేశా. ఆసీస్ ఆటగాళ్లు తప్పు చేస్తే నాకు అవకాశం దొరుకుతుంది. ఈ రకమైన విక్పె నా బౌలింగ్‌లో స్వీప్ షాట్ ఆడాలనుకోవద్దు' రవీంద్ర జడేజా వివరించాడు.


# గర్జించిన వెటరన్ సింహాలు..

### న్యూజిలాండ్‌ను మట్టికరిపించిన ఇంగ్లండ్



న్యూజిలాండ్: బజ్‌బాల్ విధానాన్ని అవలంభించి ఇంగ్లండ్ జట్టు మరో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. 2 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడేందుకు న్యూజిలాండ్ గడ్డపై ఆడుగుపెట్టిన ఇంగ్లండ్.. తొలి టెస్టులో ఆతిథ్య జట్టును 267 పరుగుల తేడాతో మట్టికరిపించి, సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోని దూసుకెళ్లింది. నాలుగు రోజుల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ అన్ని విభాగాల్లో అద్భుతంగా రాణించింది. ముఖ్యంగా ఇంగ్లండ్ వెటరన్ పేసర్లు ఆండర్సన్, బ్రాడ్ ఆకాశమే హద్దుగా చెలరేగి, న్యూజిలాండ్‌కుముచ్చెమటలు పట్టించారు.ఈ మ్యాచ్‌లో ఆండర్సన్ 7 వికెట్లతో విజృంభించగా.. బ్రాడ్ 5 వికెట్లతో చెలరేగాడు. ముఖ్యంగా ఈ వెటరన్ పేస్ ద్వయం రెండో ఇన్నింగ్స్‌లో నిప్పులు చెరిగారు. బ్రాడ్ 4, ఆండర్సన్ 4 వికెట్లు పడగొట్టి కివీస్ పతనాన్ని శాశించారు. బ్రాడ్ పడగొట్టిన 4 వికెట్లు క్లీన్‌బౌల్డ్‌లు కావడం మరో ఆసక్తికర విషయం. ఇంగ్లండ్ నిర్దేశించిన 393 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన న్యూజిలాండ్.. ఆండర్సన్, బ్రాడ్ ధాటికి 126 పరుగులకే కుప్పకూలి దారుణ ఓటమిని మూటగట్టుకుంది.అటాకింగ్ ఫార్ములాను అమలు చేసిన ఇంగ్లండ్ మరోసారి సక్సెస్ సాధించింది. ఆండర్సన్, బ్రాడ్‌తోపాటు ఓలీ రాబిన్సన్, జాక్ లీచ్ చెరో వికెట్ దక్కించుకున్నారు. కివీస్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో డారిల్ మిచెల్ (57 నాటౌట్) అర్ధసెంచరీ సాధించగా.. టామ్ లాథమ్ (15), బ్రేస్వెల్ (25) మాత్రమే రెండంకెల స్కోర్ సాధించారు.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్.. 325/9 స్కోర్ వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేయగా.. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 306 పరుగులకు ఆలౌటైంది. 19 పరుగుల తొలి ఇన్నింగ్స్ లీడ్‌తో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఇంగ్లండ్ 374 పరుగులకు ఆలౌటై, ప్రత్యర్థి ముందు 393 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. భారీ లక్ష్య ఛేదనలో తడబడిన న్యూజిలాండ్ 126 పరుగులకే ఆలౌటై 267 పరుగుల తేడతో ఓటమిపాలైంది.ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో బెన్ డక్కెట్ (84), హ్యారీ బ్రూక్ (89) భారీ అర్ధశతకాలతో చెలరేగగా.. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో టామ్ బ్లండెల్ (138) సెంచరీతో, కాన్వే (77) హాఫ్ సెంచరీతో మెరిశారు. అనంతరం ఇంగ్లండ్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో రూట్ (57), హ్యారీ బ్రూక్ (54), ఫోక్స్ (51) హాఫ్సెంచరీలతో రాణించగా.. కివీస్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో డారిల్ మిచెల్ (57 నాటౌట్) ఒక్కడే హాఫ్ సెంచరీతో పర్వాలేదనిపించాడు.ఈ మ్యాచ్ మొత్తంలో న్యూజిలాండ్ బౌలర్లు వాగ్నర్ 6, టిక్నర్ 4, కుగ్గెలిన్ 4, బ్రేస్వెల్ 3, సౌథీ 2 పడగొట్టగా.. ఇంగ్లండ్ బౌలర్లలో ఆండర్సన్ 7, బ్రాడ్ 5, రాబిన్సన్ 5, జాక్ లీచ్ 2, స్టోక్స్ ఓ వికెట్ పడగొట్టాడు. ఇదిలా ఉంటే, ఇరు జట్ల మధ్య రెండో టెస్ట్ ఫిబ్రవరి 24 నుంచి వెల్లింగ్టన్ వేదికగా జరుగనుంది.

## కేజీయఫ్ స్ఫూర్తితోనే ఉపేంద్ర 'కబ్జా'



నటుడు ఉపేంద్ర, శ్రియ జంటగా కన్నడంలో నటించిన చిత్రం కబ్జా. సుదీప్ ముఖ్యపాత్ర పోషించారు. కాగా నటి శ్రియ వివాహానంతరం నటించిన చిత్రం ఇది. కన్నడ దర్శకుడు ఆర్ చంద్రు స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం కన్నడం, తెలుగు, తమిళం, హిందీ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ శుక్రవారం సాయంత్రం చెన్నైలో మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. దర్శక నిర్మాత చంద్రు, నటి శ్రియ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ.. ఇది స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1970 ప్రాంతంలో జరిగే గ్యాంగ్‌స్టర్ కథా చిత్రమని చెప్పారు. కేజీఎఫ్ చిత్రం చూసి తాను ఆశ్చర్యపోయానన్నారు. ఆ చిత్ర స్ఫూర్తితోనే కబ్జా చిత్ర కథను తయారు చేసినట్లు చెప్పారు. తను ఇంతకుముందు 11 చిత్రాలు రూపొందించానని ఇది తనకు 12వ చిత్రం అని చెప్పారు.నటుడు ఉపేంద్ర అంటే అభిమానమని, ఆయన చిత్రం చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అదే విధంగా సుదీప్ పాత్ర చిన్నదైనా చాలా ప్రాముఖ్యత కలిగి ఉంటుందన్నారు. నటి శ్రియ చిత్రంలో అద్భుతంగా నటించారని అన్నారు. నటి శ్రియ మాట్లాడుతూ.. తమిళనాడు చాలా నచ్చిందని.. చెన్నై అంటే చాలా ఇష్టం అని పేర్కొన్నారు. శివాజీ చిత్రంలో రజనీకాంత్ సరసన నటించడం మంచి అనుభవం అని తెలిపారు. ఆయన నటన, నిరాడంబరత, అందరితో కలిసి మెలిసి నడుచుకునే ప్రవర్తన స్ఫూర్తిదాయకమన్నారు.లైట్‌మ్యాన్ నుంచి అందరికీ నమస్కారం పెట్టే సంస్కారం రజనీకాంత్‌దే అన్నారు. అలాంటి వారితో నటించడానికి ఎవరికైనా ఇష్టమేనని తెలిపారు. తానూ మళ్లీ రజనీకాంత్‌కు జోడీగా నటించాలని కోరుకుంటున్నానన్నారు. ఇప్పుడు భాష భేదం లేదని.. మంచి కథా చిత్రాలు పాన్ ఇండియా స్థాయిలో ఉన్నాయని చెప్పారు. ఈ కబ్జా చిత్రం కూడా పాన్ ఇండియా చిత్రంగా విడుదల కానుందని, ఇందులో నటించటం మంచి అనుభవంగా పేర్కొన్నారు.

## నిర్మాతల మండలి అధ్యక్షుడిగా కేఎల్ దామోదర్ ప్రసాద్



ఆదివారం జరిగిన తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ఎన్నికల్లో అధ్యక్షుడిగా కె. ఎల్. దామోదర్ ప్రసాద్ గెలిచారు. ప్రత్యర్థి జెమిని కిర్ప 24 ఓట్ల తేడాతో విజయాన్ని కైవసం చేసుకున్నారు. 339 మంది సభ్యులు ఆయనకు ఓటేశారు. ఉపాధ్యక్ష పదవికి వై.సుప్రియ, కె. అశోక్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ట్రెజరర్‌గా టి.రామ సత్యానారాయణ, సెక్రటరీగా టి.ప్రసన్న కుమార్ (397 ఓట్లు), వై.వి.ఎస్. చౌదరి (380 ఓట్లు), జాయింట్ సెక్రటరీగా భారత్ చౌదరి (412 ఓట్లు), నట్టి కుమార్ (247) గెలిచారు.ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా దిల్‌రాజు, డీవీవీ దానయ్య, పీవీ రవికిశోర్, రవిశంకర్ యలమంచిలి, ఎన్. పద్మిని, బి. వేణుగోపాల్, వై. సురేందర్ రెడ్డి, గోపీనాథ్ ఆచంట, తాగూర్ మధు, కేశవరావు పల్లి, శ్రీనివాసరావు వజ్జ, అభిషేక్ అగర్వాల్, కృష్ణ తోట, రామకృష్ణ గౌడ్ ప్రతాని, పూసల కిశోర్ ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గం 2025 వరకు ఉంటుంది.

## మనం సినిమా


manamcinema

## 'ఆర్ఆర్ఆర్'కు మరో రెండు ప్రతిష్టాత్మక విదేశీ అవార్డులు



ఇండియన్ సినిమా ప్రైడ్‌ని, ఇండియన్ సినిమా గ్లోరీని ప్రపంచానికి తెలిసేలా చేస్తున్న సినిమా 'ఆర్ఆర్ఆర్'. దర్శక ధీరుడు రాజమౌళి డైరెక్ట్ చేసిన ఈ యాక్షన్ ఎపిక్ సినిమాలో చరణ్, ఎన్టీఆర్ లు పోటీ పడి నటించారు.ఒక పెర్ఫెక్ట్‌కీ క్రాఫ్టెడ్ సినిమాకి ఎగ్జాంపుల్ గా కనిపించే ఆర్ఆర్ఆర్ సినిమా ప్రస్తుతం ఆస్కార్ బరిలో ఉంది. మార్చ్ 12న ఆస్కార్ వేదికపైన బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో 'నాటు నాటు' పాటకి ఆర్ఆర్ఆర్ సినిమా ఆస్కార్ అవార్డు గెలుస్తుందని ఇండియన్ మూవీ లవర్స్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. వెస్టన్ గడ్డపై, ఆస్కార్ వేదిక మీద ఇండియా సినిమా జెండాని రాజమౌళి ఎగరేస్తాడని హాలీవుడ్ డైరెక్టర్స్ కూడా నమ్మకంతో ఉన్నారు. ఇదిలా ఉంటే ఆర్ఆర్ఆర్ ఖాతాలో మరో రెండు ప్రెస్టీజియస్ ఫారిన్ అవార్డ్స్ వచ్చి చేరాయి. హూస్టన్ ఫిల్మ్ క్రిటిక్స్ సొసైటీ ప్రెజెంట్ చేసే అవార్డ్స్‌లో ఆర్ఆర్ఆర్ సినిమా 'బెస్ట్ ఫారిన్ ఫిల్మ్' కేటగిరిలో అవార్డ్ గెలుచుకుంది. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో 'నాటు నాటు' సాంగ్ అవార్డుని గెలుచుకుంది. హూస్టన్ ఫిల్మ్ క్రిటిక్స్‌లో జరిగినట్లు ఆస్కార్ వేదికపైన కూడా మార్చ్ 12న నాటు నాటు సాంగ్ అవార్డు గెలిస్తే దాన్ని మించిన ప్రౌడ్ మూమెంట్ ఇండియన్ సినిమా హిస్టరీలో మరొకటి ఉండదు. మరి ఆరోజు జక్కన్న మన సినిమా జెండా ఎగారేస్తాడో లేదో చూడాలి.

## 500 మందితో డ్యాన్స్



హీరో శివకార్తికేయన్ నటిస్తున్న తాజా చిత్రం తెలుగులో మహావీరుడు పేరుతో విడుదల కానుంది. శాంతి టాకీస్ పతాకంపై అరుణ్ విశ్వ భారీ ఎత్తున దీన్ని నిర్మిస్తున్నారు. దీనికి మండేలా చిత్రం ఫేమ్ మడోనా అశ్విన్ కథ, దర్శకత్వం వహిస్తున్నారు. దర్శకు డు శంకర్ వారసురాలు అతిథి శంకర్ నాయకిగా నటిస్తున్న ఈ చిత్రంలోని సీన్ ఆ సీన్ అనే పాట గ్లింప్స్‌ను విడుదల చేశారు.30 సెకన్ల నిడివితో కూడిన ఈ పాటలో నటుడు శివకార్తికేయన్ ఎనర్జిటికల్ డాన్స్ చిత్రంపై ఆసక్తిని పెంచేస్తోంది. కాగా ఈ పాటలో 500కు పైగా నృత్య కళాకారులు 150 మందికి పైగా చిత్ర బృందం పాల్గొనడం విశేషం. గీత రచయితలు కపిలన్, లోకేష్ రాసిన ఈ పాటకు భరత్ శంకర్ సంగీత బాణీలు కట్టారు. శోబీ మాస్టర్ నృత్య దర్శకత్వం వహిం చారు.కాగా ఈ పాటలో చెన్నైకు చెందిన 500కు పైగా నృత్య కళాకారులను నటింప చేయడంపై చిన్ని ప్రకాష్, బాబు తదితరులు మావీరన్ చిత్ర కథానాయకుడు నటుడు శివకార్తికేయన్, దర్శకుడు మడోనా అశ్విన్, నిర్మాత అరుణ్ విశ్వకు అభినందనలు తెలిపారు. కాగా ప్రస్తుతం శివకార్తికేయన్, మిష్కిన్, సునీల్ పాల్గొంటున్న ఫైట్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు దర్శకుడు తెలిపారు.

## తాత అంటే ఇష్టం.. ఆయన పేరు కలిసొచ్చేలా బిడ్డలకు పేర్లు



నలభై ఏళ్ల వయసులోనే నింగికెగిసిన నందమూరి తారకరత్నకు ఫిలిం ఇండస్ట్రీ మొత్తం నివాళులర్పిస్తోంది. జనవరి నెల 27న కుప్పంలో నారా లోకేశ్ చేపట్టిన యువ గళం పాదయాత్రలో పాల్గొన్న తారకరత్న గుండెపోటుకు గురైన సంగతి తెలిసిందే. 23రోజుల పాటు బెంగళూరు నారాయణ హృదయాలయలో మృత్యువుతో పోరాడుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఈ ఘటనతో ఆయన కుటుంబం అంతులేని విషాదంలో మునిగిపోయింది. ఇండస్ట్రీలోని ప్రముఖులతో పాటు టీడీపీ నేతలు, కార్యకర్తలు తారకరత్న ఇంటికి చేరుకుని నివాళులర్పిస్తున్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా అందిస్తున్నారు.సినీ ఇండస్ట్రీలో తారకరత్న సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్నారు. ఏ ఈవెంట్స్‌కి వెళ్లినా తన తాతగారు, బాబాయ్ గొప్పదనం గురించి చెప్పేవారు. కుటుంబం అంటే తారకరత్నకు అంత ఇష్టం. తారకరత్నకు తన తాత సీనియర్ ఎన్టీఆర్ అంటే అమితమైన ప్రేమ. అందుకు తన పిల్లలకు తాత ఎన్టీఆర్ పేరు కలిసి వచ్చేలా పేర్లు పెట్టారు. తాను అలేఖ్య రెడ్డిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఆ తర్వాత కుటుంబానికి దూరంగా ఉంటున్నప్పటికీ వారంతే తారకరత్నకు అమితమైన అభిమానం. తారకరత్నకు మొత్తం ముగ్గురు పిల్లలు. మొదటగా కుమార్తె పుట్టగా నిష్క అని పేరు పెట్టుకున్నాడు. ఆ తర్వాత కవలలు పుట్టారు. వారిలో ఒకరు అబ్బాయి. మరొకరు అమ్మాయి. వీరికి తాన్యారామ్, రేయా అని పేర్లు పెట్టారు. వీరి పేర్లలోని మొదటి ఇంగ్లీష్ అక్షరాలు ఎన్టీఆర్ అని వచ్చే విధంగా తారకరత్న దంపతులు పెట్టుకున్నారు.

## ఈ కథకీ... 'సూపర్ 30' 'త్రీ ఇడియట్స్'కీ సంబంధమేమీ లేదు!



''మూడు ప్రేమకథలు చేశాక... ఈసారి ప్రేక్షకులకు కొత్తదనం చూపించాలనుకొన్నా. ఆ ఆలోచనల నుంచి పుట్టిందే 'సార్' కథ. ఒక తరహా కథలకి పరిమితం కాకుండా... అన్ని రకాల చిత్రాల్ని తెరకెక్కించడమే నాకు ఇష్టం'' అన్నారు యువ దర్శకుడు వెంకీ అట్లూరి. 'తొలిప్రేమ'తో మెగాఫోన్ చేతపట్టిన ఆయన... 'మిస్టర్ మజ్ను', 'రంగ్ దే' చిత్రాలతో తన ప్రతిభని చాటి చెప్పారు. ఇటీవల ధనుష్ కథానాయకుడిగా 'సార్' తెరకెక్కించారు. ఈ సందర్భంగా వెంకీ అట్లూరి పంచుకున్న విశేషాలివి..!''నా చదువులు 90వ దశకంలోనే సాగాయి. ఆ సమయంలో నాకు ఎదురైన అనుభవాలు, నేను ఎదురు చూసిన సంఘటనల్ని ఆధారంగా చేసుకునే ఈ కథ రాసుకున్నా. 90ల నాటి కథే అయినా ఇప్పటి పరిస్థితుల్నీ ప్రతిబింబిస్తుంది. ఈ కథాంశం ఎప్పుడైనా సరే, అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. విడుదల తర్వాత అదే రుజువైంది. చదువుకునే పిల్లలకి ఎంతగా నచ్చిందో, వాళ్ల తల్లిదండ్రుల్నీ అంతే కదిలించింది''''సినిమా చూశాక దర్శకులు త్రివిక్రమ్, కథానాయకులు నితిన్, వరుణ్‌తేజ్, నిర్మాత శిరీష్‌తోపాటు ఇంకా చాలా మంది ఫోన్ చేసి మంచి సినిమా చేశావని మెచ్చుకున్నారు. చెన్నైలో ప్రేక్షకులతో కలిసి సినిమా చూశా. వాళ్లు చివరి వరకు చప్పట్లు కొడుతూనే ఉన్నారు. తెలుగులో ప్రీమియర్ షో నుంచీ బాగుందంటూ ఫోన్ కాల్స్ వచ్చాయి. కొంతమందైతే హిందీలో కూడా విడుదల చేయాల్సిందన్నారు. ఈ స్పందన చాలా తృప్తినిచ్చింది''.''ఈ కథ రాసుకున్నాక నా మనసులో ధనుష్ తప్ప మరొకరు లేరు. ఆయనకే కథ చెప్పే అవకాశం రాగానే చాలా సంతోషించా. కథ వినగానే ఆయన చప్పట్లు కొట్టి డేట్స్ ఎప్పుడు కావాలన్నారు. ఆయన విజన్ ఉన్న నటుడు. సన్నివేశం చేస్తున్నప్పుడు ఇదెలా వస్తుందో అలవోకగా ఊహిస్తారు. ఆయనలో స్పష్టతని గమనించి చాలా నేర్చుకున్నా''''త్రివిక్రమ్ ఆలోచనలు ఈ కథపై చాలా ప్రభావం చూపించాయి. ఇందులో తండ్రీ కొడుకుల మధ్య వచ్చే సన్నివేశాలు ఆయనతో సాగించిన చర్చల నుంచి పుట్టినవే. ఆయన అనుభవాల స్ఫూర్తితో రాశా. చాలా మంది పోలుస్తున్నట్టుగా ఈ కథకీ... 'సూపర్ 30', 'త్రీ ఇడియట్స్'కీ సంబంధమేమీ లేదు. 'సూపర్ 30' కంటే ముందే రాసుకున్న కథ ఇది. ఆ సినిమా కూడా విద్య నేపథ్యంలోనే అని తెలిసి భయపడుతూ చూశా. అదొక జీవిత కథ అయితే, ఇదొక కల్పిత కథ''.''ప్రేమకథలంటే నాకెప్పుడూ ఇష్టమే. వాటిని వదిలేస్తానని చెప్పను కానీ... ఇకపై విభిన్నమైన జోనర్లలో సినిమాలు చేయాలనే ఆలోచన ఉంది. తదుపరి అందరినీ సీటు అంచున కూర్చోబెట్టే ఓ సినిమా చేయాలనుకుం టున్నా. దాని గురించి ఇప్పుడే చెప్పలేను కానీ, 'సార్'ని ఎక్కువ మందికి చేరవేయడమే నా ముందున్న లక్ష్యం. దీనికి కొనసాగింపు ఆలోచనంటూ ఏమీ లేదు''.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.